జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | బుధవారం 22 జూలై 2026 | సంపుటి : 14 | సంచిక : 292 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516


విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

# 2002 తెచ్చిన తంటా

## సహకరించని బీఎల్‌వోలు..
### విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సస్పెండ్ చేస్తామంటూ హెచ్చరికలు
### మూడు జిల్లాల్లో 50 శాతం దాటని డిజిటలైజేషన్





ఓటర్ల జాబితా సవరణ(సర్), డిజిటలైజేషన్ ప్రక్రియలో క్షేత్రస్థాయిలో తీవ్ర గందరగోళం కొనసాగుతూనే ఉంది.. ఓ పక సాంకేతిక లోపాలు, సర్వర్ సమస్యలతో డిజిటలైజేషన్ పనులు నత్తనడకన సాగుతుంటే.. మరోపక ఉన్నతాధికారులు మాత్రం బూత్ లెవెల్ అధికారుల (బీఎల్ఓ)పై ఒత్తిడి పెంచుతున్నారు. పనిచేస్తారా.. ఇంటికి వెళ్తారా? అంటూ ఏకంగా విజిలెన్స్ నిఘా పెట్టడం, సస్పెన్షన్ హెచ్చరికలు జారీ చేయడంపై బీఎల్ఓలు తీవ్ర ఆగ్రహం, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలలో ఓటర్ల డేటా డిజిటలైజేషన్ ప్రక్రియ అస్తవ్యస్తంగా మారింది. ఈ మూడు జిల్లాల పరిధిలో ఈ ప్రక్రియ ఇప్పటివరకు కనీసం 50 శాతం కూడా దాటకపోవడం గమనార్హం. యాప్స్ సరిగ్గా పని చేయకపోవడం, పలు ప్రాంతాల్లో ఇంటర్నెట్ సిగ్నల్స్ లభించకపోవడంతో క్షేత్రస్థాయిలో సిబ్బంది తలలు పట్టుకుంటున్నారు. టెక్నికల్ సమస్యలను పరిష్కరించాల్సింది పోయి, ఆలస్యానికి బీఎల్ఓలదే బాధ్యత అన్నట్లుగా విజిలెన్స్ విభాగంతో నిఘా పెట్టించడం ఇప్పుడు కలకలం రేపుతోంది. టార్గెట్లు రీచ్ అవ్వకుంటే విధుల నుంచి సస్పెండ్ చేస్తామని ఉన్నతాధికారులు జారీచేస్తున్న అంతర్గత హెచ్చరికలు సిబ్బందిలో తీవ్ర ఆందోళన నింపుతున్నాయి.

**నమోదు చేయడంలో అయోమయం**

సర్ ప్రక్రియతో నగరంలోని ప్రజలు రోజుకో సమస్యతో సతమతమవుతున్నారు. ఎన్యూమరేషన్ ఫారాలు ఇంటింటికీ తిరిగి పంపిణీచేయాల్సిన బీఎల్‌వోలు పోలింగ్ కేంద్రాల్లోనే తిష్టవేస్తున్నారు. చేసేదేమీలేక ఓటర్లే ఫారాలు తీసుకునేందుకు వెళ్లినా కనీసం ఎలా నింపాలో చెప్పడంలేదని ఆవేదన చెందుతున్నారు. దీంతో తామే స్వయంగా ఫారాల్లో వివరాలు నమోదు చేస్తున్నారు. లేదంటే ఎవరైనా తెలిసిన వాళ్లతో నమోదు చేయిస్తున్నారు. అయితే 2002 ప్రామాణికంగా తీసుకోవడంతో ఓటర్లు గందరగోళానికి లోనవుతున్నారు. ఈక్రమంలో 2002లో ఓటు ఉన్నవారికి పెద్దగా సమస్యలు రావడం లేదు. కానీ.. అప్పుడు ఓటు లేనివారికే అసలు సమస్య వస్తున్నది. అప్పట్లో ఓటు లేనివారు తమ బంధువుల వివరాలు నమోదు చేయాల్సి రావడంతో అయోమయానికి గురవుతున్నారు. ఓటరు తండ్రి, తల్లి లేదంటే సంరక్షుల వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. అందులో 'బంధుత్వం' అనే కాలమ్ దగ్గర చాలా మంది తికమకపడుతున్నారు. తప్పుగా నమోదు చేస్తున్నారు. ఈ సమస్య వల్లనే ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ కూడా మందకొడిగా సాగుతున్నట్లు తెలుస్తున్నది.

**సహకరించని బీఎల్‌వోలు..**

క్షేత్రస్థాయిలో బీఎల్‌వోలు ఓటర్లకు సహకరించడం లేదని ఆరోపణలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఫారాలను ఎలా నింపాలో కనీస అవగాహన కల్పించకపోవడంతో బీఎల్‌వోలపై ఓటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా 2002 కాలమ్‌లోని వివరాలు నమోదు చేయడంలో అయోమయానికి గురవుతున్నారు. బంధువుల వివరాల దగ్గర తండ్రికి బదులు కుమారుడు.. తాతకు బదులు తండ్రి పేర్లను రాస్తున్నారు. తప్పుగా నమోదు చేశామని తెలుసుకుని బీఎల్‌వోలకు అప్పటికే ఇచ్చిన ఎన్యుమరేషన్ ఫారాలను తప్పులు సరిచేసేందుకు వెనక్కి ఇవ్వమంటున్నారు. కానీ బీఎల్‌వోలు మాత్రం ఒకసారి ఇచ్చిన ఫారాలను తిరిగి ఇవ్వలేమని తేల్చి చెప్తున్నట్లు వాపోతున్నారు. ఈ క్రమంలో బీఎల్‌వోలు, ఓటర్ల మధ్య వాగ్వాదం జరుగుతోంది. ఎన్నికల అధికారులు చొరవ తీసుకుని ఇలాంటి సమస్యలు రాకుండా చూడాలని ఓటర్లు కోరుతున్నారు.

# డెయిరీ ఫామ్ అటవీ ప్రాంతంలో మానవ అస్థిపంజరం కలకలం





ఫోరెన్సిక్ నివేదిక కోసం ఎదురుచూపులు

అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టిన బోయిన్‌పల్లి పోలీసులు

# సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి





ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తోంది

జీవో రద్దు కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి చేస్తున్నారు

ముఖ్యమంత్రి తమ డిమాండ్‌ను అంగీకరిస్తారన్న నమ్మకం ఉంది

# మెడికల్ అండ్ ఎడ్యుకేషనల్ హబ్ పురోగతిపై సమీక్ష

హకీంపేట్ ఎడ్యుకేషన్ హబ్ పనులు వేగవంతం చేయాలి

కొడంగల్ - నారాయణపేట ఎత్తిపోతల లో భాగంగా సెప్టెంబర్ లోగా భూసేకరణ జరగాలి

సమీక్ష సమావేశంలో పాల్గొన్న తాండూరు పరిగి ఎమ్మెల్యేలు బుయ్యని మనోహర్ రెడ్డి , రామ్మోహన్ రెడ్డి

నిర్మాణ పనుల జాప్యంపై అసంతృప్తి.. అలసత్వం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన సీఎం రేవంత్ రెడ్డి



# సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి

**ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**

**సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తోంది**

**జీవో రద్దు కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి చేస్తున్నారు**

**ముఖ్యమంత్రి తమ డిమాండ్‌ను అంగీకరిస్తారన్న నమ్మకం ఉంది**





**కొత్తూర్ జులై 21 (ప్రజా జ్యోతి)** సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు కోసం జారీ చేసిన జీవో నంబర్ 641ను వెంటనే ఉపసంహరించుకోవాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ నిర్మాణానికి వ్యతిరేకంగా మంగళవారం స్థానిక సిద్ధాపూర్ జేఏసీ చైర్మన్ అంబటి ప్రభాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి,కొత్తూరు మండల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జంద గూడెం సుదర్శన్ గౌడ్ తదితర నేతలతో కలిసి చౌలపల్లి ప్రతాప్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు వెళ్లారు. కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించి సమస్యను స్వయంగా వివరించేందుకు ప్రయత్నించారు.అయితే కలెక్టర్ మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో జరుగుతున్న జిల్లా సమీక్ష సమావేశంలో ఉండటంతో,మరుసటి రోజు కలవాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. జీవో నంబర్ 641ను వెనక్కి తీసుకుని సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ప్రజలకు మేలు చేసే నిర్ణయాలు తీసుకునే విషయంలో ప్రభుత్వంపై తమకు పూర్తి నమ్మకం ఉందని, ప్రభుత్వం కచ్చితంగా జీవో 641ను వెనక్కి తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ వెలుపల కాలుష్యకర పరిశ్రమలు, ఇతర ప్రాజెక్టుల ఏర్పాటుకు సంబంధించి నిర్ణయాలు తీసుకుని భూసేకరణ చేపట్టిందని, వాస్తవాలు అందరికీ తెలుసని అన్నారు. ఈ విషయంలో అనవసరంగా కాంగ్రెస్ పార్టీపై బురదజల్లడం సరికాదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి తమ డిమాండ్‌ను అంగీకరిస్తారనే నమ్మకం ఉందని, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా జీవో రద్దు కోసం పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నారని చౌలపల్లి ప్రతాప్ రెడ్డి తెలిపారు. బుధవారం మరోసారి కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణ, నందిగామ మండల అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్, సర్పంచులు బాసు నాయక్, గోవిందు నాయక్,శాంతి విష్ణు నాయక్,మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి,ఉప సర్పంచ్ సిరాజ్,నాయకులు ఆగిరి రవికుమార్ గుప్తా,ఎస్కే కాజా, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేపర్ లికేజ్ కీ బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి దర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చెయ్యాలి

**సీపీఎం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్**



**బాలానగర్, జూలై 21 (ప్రజా జ్యోతి)** :కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ లోని శ్రీ శ్రీ నగర్ లో పేపర్ లీకేజ్ నివారించాలని జంతర్ మంతర్ లో నిరుద్యోగులు చేస్తున్న నిరసన కారులపై లాఠీచార్జిలతో, డియర్ గ్యాస్ తో నిరుద్యోగులపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని నిరసిస్తూ మంగళవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం రోజురోజుకు చచ్చిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్యహితంగా శాంతియుతంగా నిరసన దీక్షలు చేస్తుంటే ఎక్కడ చూసినా దాడులు ఒకపక్క పేపర్ లీకేజీలు, ఒకపక్క అవినీతి, మరోపక్క ఆర్థిక సంక్షోభం, మరోపక్క ఇథనల్ గ్యాస్ దోపిడీ, ప్రతి పక్ష పార్టీ ల ఎంపీ లను కోనేయ్యడం, ఓ పక్క దేశాన్ని ఆదాని, అంబానీ కీ తాకట్టు పెట్టి దేశాన్ని లూటి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం దేశం లో పేపర్ లికేజ్ లు నివారించాలి. బాధ్యత గా కేంద్ర మంత్రి రాజీనామా చెయ్యాలని నిరుద్యోగులు నిరసన చేస్తుంటే కేంద్ర బలగాలు విచక్షణ రహితంగ వారి పై దాడి చెయ్యడం బాధాకరం అని, ఈ ఘటన ను సీపీఎం పార్టీ తీవ్రంగ ఖండిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైపాల్యాలనను దేశ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రజలు తొందర్లో బుద్ధి చెప్పుతారని కేంద్ర ప్రభుత్వం ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నాయకులు ఏ. విజయ, యాదమ్మ, సువర్ణ, మల్లేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# డెయిరీ ఫామ్ అటవీ ప్రాంతంలో మానవ అస్థిపంజరం కలకలం

**ఫోరెన్సిక్ నివేదిక కోసం ఎదురుచూపులు**

**అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టిన బోయిన్‌పల్లి పోలీసులు**





**బోయిన్‌పల్లి, జూలై 21 (ప్రజా జ్యోతి):** బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని డెయిరీ ఫామ్ రోడ్డుకు ఆనుకుని ఉన్న అటవీ ప్రాంతంలో మానవ అస్థిపంజరం వెలుగుచూడడంతో స్థానికంగా కలకలం రేగింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.పోలీసుల కథనం ప్రకారం.. కనాజిగూడకు చెందిన చంద్రశేఖర్ జూలై 20న డయల్-100కు ఫోన్ చేసి డెయిరీ ఫామ్ అటవీ ప్రాంతంలో మానవ అస్థిపంజరం కనిపించిందని సమాచారం అందించారు. దీంతో బోయిన్‌పల్లి పోలీసులు క్రైమ్ నం.445/2026, సెక్షన్-194 బీఎన్ఎస్ఎస్ కింద కేసు నమోదు చేసి ఘటనాస్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.పరిశీలనలో అస్థిపంజరం తప్ప ఇతర అనుమానాస్పద వస్తువులు, ఆధారాలు ఏవీ లభించలేదని పోలీసులు తెలిపారు. అనంతరం పంచనామా నిర్వహించి అస్థిపంజరాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం, ఫోరెన్సిక్ పరీక్షల నిమిత్తం సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించారు.ఫోరెన్సిక్ నిపుణులు అస్థిపంజరం వయస్సు, లింగం, మరణించి ఎంతకాలమైందనే అంశాలతో పాటు ఇతర శాస్త్రీయ వివరాలను నిర్ధారించనున్నారు. ఆ నివేదిక ఆధారంగా దర్యాప్తు తదుపరి దశకు వెళ్లనుంది. ప్రస్తుతం దర్యాప్తు ప్రారంభ దశలోనే ఉందని పోలీసులు తెలిపారు.ఇప్పటివరకు లభించిన ఆధారాల ప్రకారం ఇది నేరానికి సంబంధించిన ఘటన అని నిర్ధారించే పరిస్థితి లేదన్నారు. గతంలో చట్టబద్ధంగా ఖననం చేసిన మృతదేహ అవశేషాలు సహజ కారణాలు, మానవ కార్యకలాపాలు లేదా ఇతర పరిస్థితుల వల్ల బయటపడే అవకాశం కూడా ఉందని పోలీసులు పేర్కొన్నారు.ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ నివేదికతో పాటు దర్యాప్తులో లభించే ఆధారాలను పరిగణనలోకి తీసుకుని అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తామని బోయిన్‌పల్లి పోలీసులు వెల్లడించారు.

# బాచుపల్లి పంచవతి కాలనీలో నూతన డ్రైనేజీ లైన్ ప్రారంభించిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జులై 21(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 273వ డివిజన్ బాచుపల్లి పరిధిలోని పంచవతి కాలనీలో లినూతన డ్రైనేజీ లైన్‌ను కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీవాసులు ఎదుర్కొంటున్న మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా ఈ డ్రైనేజీ పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని, ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొలన్ రాజశేఖర్ రెడ్డి, నిజాంపేట్ డివిజన్ అధ్యక్షుడు మురళి, మాజీ కార్పొరేటర్ వీరేందర్ రెడ్డి, బాచుపల్లి అధ్యక్షుడు కొలన్ జీవన్ రెడ్డి, బాల్ రెడ్డి, రాజి రెడ్డి, శ్రీనివాస్ రావు, వేణుగోపాల్ రెడ్డి, సునీల్ కుమార్, పూర్ణ ప్రసాద్, కాలనీవాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఫిషర్మెన్ కో-ఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్**




**కూకట్ పల్లి, జూలై 21 (ప్రజా జ్యోతి)** :తెలంగాణ ఫిషర్మెన్ కో-ఆపరేటివ్ సోసిటీస్ ఫెడరేషన్ చైర్మన్" మెట్టు సాయి కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ జన్మదిన శుభసందర్భంగా "బోయిగూడ అఘాపుర"లోని వారి నివాసం వద్ద నిర్వహించిన వేడుకలో"ఉమ్మడి ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు" పట్వారి శశిధర్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శశిధర్ పట్వారి మాట్లాడుతూ మెట్టు సాయి కుమార్ కి భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని, ఆ భగవంతుడి ఆశీర్వాదంతో నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, ఇల్లాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, యువకులు, అభిమానులు, టీం పట్వారి తదితరులు పాల్గొన్నారు.

# మొదటి త్రైమాసికం-27లో పేటీఎంకు రికార్డు ఫలితాలు

**హైదరాబాద్, జూలై 21 (ప్రజా జ్యోతి)** : డిజిటల్ చెల్లింపులు, ఆర్థిక సేవల సంస్థ పేటీఎం(వన్ 97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్) మొదటి త్రైమాసికం-2027 ఆర్థిక ఫలితాల్లో రికార్డు స్థాయి పనితీరును నమోదు చేసిందని ఆ సంస్థ ప్రతినిధులు మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ కంపెనీ అత్యధిక త్రైమాసిక నిర్వహణ లాభంగా రూ.203 కోట్లు నమోదు చేయగా, పన్నుల అనంతర లాభం(పీఏటీ) 79 శాతం పెరిగి రూ.220 కోట్లకు చేరుకున్నట్లు చెప్పారు. ఆపరేటింగ్ ఆదాయం 28 శాతం వృద్ధితో రూ.2,448 కోట్లకు చేరినట్లు తెలిపారు. మొత్తం అమ్మకాల విలువ 31 శాతం పెరిగి రూ.7.1 లక్షల కోట్లకు, వినియోగదారుల యూపీఐ చెల్లింపులు 45 శాతం పెరిగి రూ.5.9 లక్షల కోట్లకు చేరాయని తెలిపారు. నెలవారీ లావాదేవీలు చేసే వినియోగదారుల సంఖ్య 8 కోట్లకు పెరగగా, ఆర్థిక సేవల పంపిణీ ఆదాయం 45 శాతం వృద్ధితో రూ.814 కోట్లకు చేరినట్లు వెల్లడించారు.

# ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేస్తా

**నూతన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అంబటి ప్రభాకర్**

**మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం**




**కొత్తూర్ జులై 21 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా అంబటి ప్రభాకర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు అంబటి ప్రభాకర్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎల్లారం శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.."పార్టీకి అంబటి ప్రభాకర్ అందిస్తున్న సేవలను గుర్తించి అధిష్ఠానం వారికి ఈ బాధ్యతలను అప్పగించింది. వారి నాయకత్వంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు.తనపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి, సీనియర్ నాయకులకు అంబటి ప్రభాకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబటి ప్రభాకర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# వైద్య రంగ నైపుణ్యాల కోసం సింధు హాస్పిటల్స్‌తో పీఆర్ఐపీ ఒప్పందం



**హైదరాబాద్, జూలై 21 (ప్రజా జ్యోతి)** : ఫార్మ్.డి, ఫార్మ్.డి(పోస్ట్ బాకలారియేట్) విద్యార్థులకు క్రమబద్ధమైన క్లినికల్ శిక్షణ, ఆసుపత్రి ఆధారిత ప్రత్యక్ష అనుభవం అందించేందుకు పుల్లారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ(పీఆర్ఐపీ), సింధు హాస్పిటల్స్‌తో పదేళ్ల కాలానికి అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని పీఆర్ఐపీ డైరెక్టర్ ఆదిత్య చిలుముల మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వరుణ్ దాసరి తోకలసి ఆయన మాట్లాడుతూ ఈ భాగస్వామ్యంతో విద్యార్థులు జనరల్ మెడిసిన్, సర్జరీ, పీడియాట్రిక్స్, ప్రసూతి-గైనకాలజీ, సైకియాట్రీ, డెర్మటాలజీ, ఆర్థోపెడిక్స్ విభాగాల్లో వైద్యులు, ఆరోగ్య నిపుణుల పర్యవేక్షణలో క్లినికల్ శిక్షణ పొందనున్నారని తెలిపారు. ప్రధాని మోడీ ప్రారంభించిన 1,500 పడకల సింధు హాస్పిటల్స్‌లో ఈ శిక్షణ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలకు అనుగుణంగా అమలు కానున్న ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు ఆధునిక వైద్య రంగ నైపుణ్యాలు, వృత్తిపరమైన అనుభవం కల్పించనున్నట్లు సంస్థలు తెలిపారు.

# నందమూరి జానకిరామ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర్ పల్లి మండలం కొండకల్ అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు కుర్చీలు, డ్రై ఫ్రూట్స్ అందజేసిన

## ట్రస్ట్ చైర్పర్సన్ నందమూరి దీపిక జానకిరామ్

**శంకర్ పల్లి: జూలై 21( ప్రజా జ్యోతి)** శంకర్ పల్లి మండల పరిధిలోని కొండకల్ గ్రామంలోని అంగన్వాడి చిన్నారులకు మంగళవారంనాడు నందమూరి ట్రస్ట్ చైర్ పర్సన్ నందమూరి దీపిక జానకిరామ్ కుర్చీలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దీపిక జానకిరామ్ మాట్లాడుతూ... కీర్తిశేషులు నందమూరి జానకిరామ్ సేవ భావాలను స్థిర స్థాయిగా అందించాలనే సేవభావంతో నందమూరి జానకిరామ్ ట్రస్టు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి బాలికకి విద్య ప్రోత్సాహము, పేద విద్యార్థులకు విద్య సహకారము, చిన్నారుల సంక్షేమము, దివ్యాంగులకు చేయూతనిచ్చే సహకారం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు అభివృద్ధి చేయుట ఇటువంటి అనేక సేవా కార్యక్రమాలను చేస్తున్నామని తెలిపారు. మా తాత నందమూరి తారక రామారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మా మామయ్య నందమూరి హరికృష్ణ, నా భర్త నందమూరి జానకిరామ్ ఆశీర్వాదాల వల్ల నేను ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత ముందుకు వెళ్లడానికి ధైర్యాన్ని, ప్రోత్సాహాన్ని, బాధ్యతని, నందమూరి పేరు జ్ఞాపకమే కాకుండా వారి సేవ కార్యక్రమాలను మరింత విస్తరింప చేయాలనే సంకల్పంతో ప్రయాణాన్ని పెట్టామని అన్నారు. అవసరమైన ప్రతి కుటుంబాలకు, విద్యార్థులకు, ఎల్లవేళలా సహాయ సహకారాలు నందమూరి జానకిరామ్ ట్రస్టు ఎప్పుడు అందుబాటులో ఉంటుందని అన్నారు. విద్యార్థుల సమస్యలను




మా దృష్టికి తీసుకువస్తే నందమూరి ట్రస్టు ఎల్లవేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండాకల్ ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి టీచర్స్, అంగన్వాడి చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువతలో ఫిట్‌నెస్‌పై అవగాహన పెంపొందించుకోవాలి

**కుత్బుల్లాపూర్ జులై 21(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కె.పి. వివేకానంద ఈ నెల 26వ తేదీ (ఆదివారం) నిర్వహించనున్న డబల్యుపిసి తెలంగాణ ఓపెన్ డిస్ట్రిక్ట్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ -- 2026 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిర్వాహకులు ఆహ్వానించారు. టార్క్ ఌ టోన్ ఫిట్‌నెస్ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ ప్రతిష్మాత్మక పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌కు ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను ప్రోత్సహించాలని నివాహకులు ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద మాట్లాడుతూ, యువతలో ఫిట్‌నెస్‌పై అవగాహన పెంపొందించడంతో పాటు పవర్‌లిఫ్టింగ్ వంటి శక్తి క్రీడలను ప్రోత్సహించే ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని అన్నారు. యువత ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవడంతో పాటు క్రీడల్లో రాణించేందుకు ఇలాంటి పోటీలు మంచి వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ ఛాంపియన్‌షిప్ విజయవంతం కావాలని, రాష్ట్ర స్థాయిలో మరిన్ని ప్రతిభావంతులైన పవర్‌లిఫ్టర్లను తీర్చిదిద్దే దిశగా నిర్వాహకులు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ నెల 26న నిర్వహించనున్న ఈ ఛాంపియన్‌షిప్‌లో బెంచ్ ప్రెస్ మరియు డెడ్‌లిఫ్ట్ విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నారు. జిల్లా నలుమూలల నుంచి పవర్‌లిఫ్టింగ్ క్రీడాకారులు పాల్గొననున్న ఈ పోటీల్లో విజేతలకు మొత్తం రూ.30,000 నగదు బహుమతులతో పాటు ట్రోఫీలు, మెడల్స్ ప్రదానం చేయనున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఉదయ్ కిరణ్, వర్ష, కీర్తన మరియు ఆకాష్ పాల్గొన్నారు..



# చెన్గోముల్ ఎస్సై భరత్ రెడ్డిపై ప్రభుత్వం విచారణ చేపట్టాలి

## -ప్రజలకు న్యాయం చేయాలి
## -ప్రజాసంఘాల డిమాండ్

**తాండూరు జులై 21 ప్రజా జ్యోతి:-** వికారాబాద్ జిల్లా పూడూర్ మండలం చెన్గోముల్ ఎస్సై భరత్ కుమార్ రెడ్డి వ్యవహారశైలిపై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి దళితులు, గిరిజనులు, మైనార్టీలు, రైతులకు న్యాయం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఉప్పలి మల్లయ్య,ఎస్సీ, ఎస్టీ,బిసి,మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కే చంద్రయ్య లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ వంటి వాటిపై నిర్లక్ష్యంగావ్యవ హరిస్తుందని విమర్శించారు. క్షేత్రస్థాయిలోదళితులు,గిరిజనులు, మైనార్టీలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. సోమన్‌గుర్తి గ్రామానికి చెందిన దళిత రైతు జైదుపల్లి నర్సిములు తన స్వంత పట్టా భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్న వ్యక్తులపై ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక పోలీసులు బాధితుడిపైనే కేసు నమోదు చేయడం దారుణమన్నారు. భూమిని కాపాడుకోవడానికి ప్రయత్నించిన వ్యక్తినే నేరస్థుడిగా చిత్రీకరించడం వెనుక ఎవరి హస్తం ఉందో బయట పెట్టాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా చెన్గోముల్ గ్రామానికి చెందిన రాజు అనే చెడిపోయిన కేసు నమోదు చేసిన ఘటన ఉందన్నారు. అలాగే కండ్లపల్లి గ్రామానికి చెందిన అయూబ్ ఖాన్ ఫిర్యాదులో ప్రధాన నిందితుల పేర్లను తొలగించి కేసు



నమోదు చేశారనే ఆరోపణలపై కూడా ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు.
ఈ కార్యక్రమంలో తాండూర్ మైనార్టీ హక్కుల పోరాట సమితి తాండూర్ ఇంచార్జ్ ఎండి సాదిక్, కే ఎన్ పి ఎస్ జిల్లా నాయకులు గుమ్మడి రత్నాలు, ఎమ్మార్పీఎస్ తాండూర్ పట్టణ అధ్యక్షులు బలరాం,నర్సింలు,రమేష్ పాల్గొన్నారు.

# పరిగి నియోజకవర్గంలో 73.45 శాతానికి చేరిన ఈఎఫ్ డిజిటైజేషన్

## మొత్తం 2,76,260 ఓటర్లలో 2,02,902 ఈఎఫ్‌లు డిజిటైజేషన్ పూర్తి -- పరిగి రూరల్ 82.27 శాతంతో ముందంజ

**పరిగి, జూలై 21 (ప్రజాజ్యోతి):** ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్-2026) కార్యక్రమంలో భాగంగా పరిగి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈఎఫ్ (ఎన్యూమరేషన్ ఫారం) డిజిటైజేషన్ ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. మంగళవారం సాయంత్రం 4.30 గంటల నాటికి నియోజకవర్గంలోని మొత్తం 2,76,260 మంది ఓటర్లకు సంబంధించిన ఈఎఫ్‌లలో 2,02,902 ఫారాలు డిజిటైజ్ చేయబడగా, మొత్తం పురోగతి 73.45 శాతానికి చేరుకుంది. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో ఈఎఫ్‌ల పంపిణీ 100 శాతం పూర్తయింది. డిజిటైజేషన్‌లో పరిగి రూరల్ మండలం 82.27 శాతంతో అగ్రస్థానంలో నిలవగా, కుల్కచెర్ల మండలం 75.09 శాతం, చౌడాపూర్ మండలం 75.58 శాతం, దోమ మండలం 74.36 శాతం, పూడూర్ మండలం 73.54 శాతం, గండీడ్ మండలం


పరిగి అసెంబ్లీ నియోజకవర్గం
EF డిజిటైజేషన్ పురోగతి నివేదిక

| | | |
|---|---|---|
| 2,76,260 | 100% | 2,02,902 |

73.45%

మండలాల వారీ డిజిటైజేషన్ శాతం

| | | |
|---|---|---|
| 01 | పరిగి రూరల్ | 82.27% |
| 02 | చౌడాపూర్ | 75.58% |
| 03 | కుల్కచెర్ల | 75.09% |
| 04 | దోమ | 74.36% |
| 05 | పూడూరు | 73.54% |
| 06 | గండీడ్ | 72.07% |
| 07 | మొహమ్మదాబాద్ | 68.78% |
| 08 | పరిగి మున్సిపాలిటీ | 64.56% |


72.07 శాతం, మహమ్మదాబాద్ మండలం 68.78 శాతం, పరిగి మున్సిపాలిటీ 64.56 శాతం పురోగతిని నమోదు చేశాయి. ఈ ప్రక్రియలో మొత్తం 305 మంది బీఎల్‌ఓలు శిక్షణ పొంది విధులు నిర్వహిస్తున్నారు. ఓటర్ల నుంచి అందిన ఫారాలను బీఎల్‌ఓలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ధృవీకరిస్తున్నారు. ఇప్పటివరకు 2,02,593 ఈఎఫ్‌లు బీఎల్‌ఓల ద్వారా ధృవీకరించబడగా, 1,17,588 ఫారాలు స్వంతంగా మ్యాప్ చేయబడ్డాయి. 78,444 ఫారాలు స్వీయ మ్యాపింగ్ ద్వారా నమోదు కాగా, 6,561 ఫారాలకు మ్యాపింగ్ పెండింగ్‌లో ఉంది. అదేవిధంగా ధృవీకరణ సమయంలో 530




మంది మరణించిన ఓటర్లు, 409 మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలిపోయిన ఓటర్లు, 111 మంది ఇప్పటికే నమోదు చేయబడిన ఓటర్లుగా గుర్తించబడ్డారు. మరో 2,332 మంది ఓటర్లు గైర్హాజరుగా ఉన్నట్లు అధికారులు నమోదు చేశారు. నిర్దేశించిన గడువులోపు డిజిటైజేషన్ ప్రక్రియను పూర్తి చేయడానికి బీఎల్‌ఓలు, పర్యవేక్షకులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పని చేస్తున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఎస్ఐఆర్-2026 ప్రక్రియలో భాగంగా ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫారాలను త్వరితగతిన సమర్పించి సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో వైభవంగా శ్రీ సుదర్శన పెరుమాళ్ తిరునక్షత్ర మహోత్సవం

**రాజేంద్రనగర్, జూలై 21 (ప్రజా జ్యోతి)** త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి దివ్య మంగళాశాసనములతో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలోని స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ ప్రాంగణంలో శ్రీ సుదర్శన పెరుమాళ్ తిరునక్షత్ర మహోత్సవం మంగళవారం మహావైభవంగా నిర్వహించారు. విశ్వశాంతిని, లోకక్షేమాన్ని కాంక్షిస్తూ నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా సమతామూర్తి కేంద్రంలో శ్రీ సుదర్శన మహా మంత్ర హోమం ఘనంగా నిర్వహించారు. రుత్విక్కుల వేద మంత్రోచ్చారణల





నడుమ విశేష పూజలు, పూర్ణాహుతి, మంగళాశాసనం మరియు వేద ఆశీర్వచనం కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. అనంతరం భక్తులందరికీ తీర్థ, ప్రసాద గోష్ఠి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సుదర్శన జయంతి ఉత్సవాన్ని కళ్లారా తిలకించి, భగవంతుని కృపకు పాత్రులు కావడానికి నగర నలుమూలల నుండి భక్తులు విశేష సంఖ్యలో తరలిరావడంతో సమతామూర్తి ప్రాంగణమంతా భక్తిపారవశ్యంతో కిక్కిరిసిపోయింది. భక్తుల గోవింద నామస్మరణలతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఓల్డ్ బోయిన్‌పల్లి దుబాయ్ గేట్ ప్రధాన రహదారిపై మంచినీటి వృథా -- స్థానికుల్లో ఆగ్రహం

**బోయిన్‌పల్లి, జూలై 21.(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి హస్మత్‌పేట్ దుబాయ్ గేట్ వైష్ణవి మాత ఆలయం ప్రధాన రహదారిపై మంచినీరు భారీగా వృథా అవుతుండటంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు వర్షాభావ పరిస్థితులతో నగరంలో అనేక ప్రాంతాల్లో తాగునీటి సమస్య నెలకొంటుండగా, మరోవైపు విలువైన మంచినీరు రోడ్డుపై నిరంతరం ప్రవహిస్తూ వృథా కావడం ఆందోళన కలిగిస్తోంది. పైప్‌లైన్ వాల్ లీకేజీ కారణంగా నీరు రోడ్డుపై ప్రవహిస్తూ బురదగా మారడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ద్విచక్ర వాహనాలు జారిపడే ప్రమాదం కూడా ఉందని స్థానికులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి లీకేజీని వెంటనే మరమ్మతు చేసి మంచినీటి వృథాను అరికట్టాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. అలాగే నీటి వృథాపై వాటర్ వర్క్స్, జీహెచ్ఎంసీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.



# ప్రజాధనాన్ని దోచుకోవడమే తప్ప అభివృద్ధి శూన్యం

## బిజెపి యువమోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్

**కూకట్ పల్లి, జూలై 21 (ప్రజా జ్యోతి)** :శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ లో ప్రజా సమస్యలపై ఎల్లమ్మబండ హనుమాన్ టెంపుల్ నుండి ఎన్టీఆర్ నగర్ కాలనీ మీదుగా జయశంకర్ కాలనీ వరకు ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు చిన్నగాలొల్ల రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్ర లో బిజెపి యువమోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర నాయకులు రవీందర్ రావు, నరేందర్ రెడ్డి, కేశవరావు, రామరాజు, స్థానిక నాయకులతో కలిసి పాల్గొని ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఆల్విన్ కాలనీ డివిజన్ లో అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. డ్రైనేజ్, మంచినీటి, శానిటేషన్ సమస్యలు నిత్యం ఏర్పడుతున్న సంబంధిత అధికారులు సిబ్బంది పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు. ఇట్టి సమస్యలతో ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురివుతున్న మాజీ కార్పొరేటర్ పట్టించుకోకుండా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం తప్ప అభివృద్ధి శూన్యం అని మండిపడ్డారు. ప్రభుత్వ భూములను కబ్జా చేయడంలో ఉన్న ఆలోచన ప్రజల మీద ప్రజా సమస్యల మీద ఏ ఒక్కరోజు చూపియ్యలేదన్నారు. ఇప్పటికైనా వెంటనే జిహెచ్ఎంసి, ఆరోగ్య సిబ్బంది స్పందించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు మని భూషణ్, వెంకట స్వామి రెడ్డి, రఘు అనిత, నరసింహచారి, జ్యోతి, సురేష్, శ్రీనివాస్, భరత్, శ్రీను, ప్రకాష్, ప్రవీణ్, శ్రీనివాస్ రెడ్డి, అంజి, విష్ణు, రమేష్, నరసింహ, హర్ష తదితరులు పాల్గొన్నారు.



# చిన్నపాటి వర్షానికే జలమయం

డైమండ్ పాయింట్--తాడ్‌బండ్ ప్రధాన రహదారిపై మోకాలి లోతులో నిలిచిన వర్షపు నీటితో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు.



**బోయిన్‌పల్లి, జూలై 21 (ప్రజా జ్యోతి):** చిన్నపాటి వర్షానికే కంటోన్మెంట్ పరిధిలోని పలు రహదారులు జలమయమై వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ చైర్మన్ జంపన ప్రతాప్ ఆందోళన వ్యక్తం చేశారు. డైమండ్ పాయింట్ చౌరస్తా నుంచి తాడ్‌బండ్ చౌరస్తాకు వెళ్లే ప్రధాన రహదారిలోని ఏషియన్ పెయింట్స్ కాలనీ సమీపంలో మోకాలి లోతులో నిలిచిన వర్షపు నీటిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వర్షపు నీటిలో ఓ ద్విచక్ర వాహనదారుడు అదుపుతప్పి కిందపడగా, అదే సమయంలో వెనుక నుంచి వస్తున్న ఆర్మీ ట్రక్ కారణంగా తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడని తెలిపారు. వర్షపు నీరు వెళ్లే సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ప్రతి వర్షానికీ ఇదే పరిస్థితి నెలకొంటోందని ఆయన విమర్శించారు. ప్రధాన రహదారులపై నీరు నిల్వ ఉండడం వల్ల ప్రమాదాలతో పాటు ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోందని అన్నారు. కంటోన్మెంట్ బోర్డు అధికారులు వెంటనే స్పందించి రహదారులపై వర్షపు నీరు నిల్వ లేకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని జంపన ప్రతాప్ డిమాండ్ చేశారు.

# వోక్సెన్ యూనివర్సిటీలో 1,198 మందికి డిగ్రీలు

**హైదరాబాద్, జూలై 21 (ప్రజా జ్యోతి) :** వోక్సెన్ విశ్వవిద్యాలయం 6వ స్నాతకోత్సవంలో ఏడు పాఠశాలలకు చెందిన 1,198 మంది అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, డాక్టోరల్ విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేసింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ సోషల్ సైకాలజిస్ట్, క్వీన్స్‌లాండ్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఎమెరిటస్ డా.రాయ్ ఎఫ్.బౌమీస్టర్ కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఏఐను స్వీకరిస్తూనే ఉత్సుకత, అనుకూలత, దీర్ఘకాలిక ప్రణాళికను పెంపొందించుకోవాలని ఆయన పట్టభద్రులకు సూచించారు. ఈ సందర్భంగా వైస్-ఛాన్సలర్ డా.వి.జె.బైరారెడ్డి వార్షిక నివేదిక-2026ను విడుదల చేశారు. ఇందులో 655కుపైగా పరిశోధన పత్రాలు, ప్రపంచవ్యాప్తంగా 190కుపైగా విశ్వ విద్యాలయాలతో భాగస్వామ్యాలు, కొత్త కోర్సుల ప్రారంభాన్ని వెల్లడించారు. విద్యా ప్రతిభలో అంతతి శివాని, కోరిమి మేఘన, కౌకుంట్ల రిషిత రెడ్డి, శ్రేయసి సార్, కురింజి వి.ఎస్, ఎం.జనని, సోఫియా విల్లమరిన్ రోడ్రిగ్జ్, ఆర్కి తివారీ టాపర్లు, గోల్డ్ మెడలిస్టులుగా నిలిచారు. ప్లేస్‌మెంట్లలో సారా హేజల్ ఫిలిప్, గడ్డం శ్రీకేష్ రెడ్డి, కౌకుంట్ల రిషిత రెడ్డి, పకీరు శ్రీవర్ష, పి.కీర్తి, కె.బి.శివాని అత్యుత్తమ ఉద్యోగాలు సాధించారు.



# మెడికల్ అండ్ ఎడ్యుకేషనల్ హబ్ పురోగతిపై సమీక్ష

**హకీంపేట్ ఎడ్యుకేషన్ హబ్ పనులు వేగవంతం చేయాలి**

**కొడంగల్ – నారాయణపేట ఎత్తిపోతల లో భాగంగా సెప్టెంబర్ లోగా భూసేకరణ జరగాలి**

**సమీక్ష సమావేశంలో పాల్గొన్న తాండూరు పరిగి ఎమ్మెల్యేలు బుయ్యని మనోహర్ రెడ్డి , రామ్మోహన్ రెడ్డి**

**నిర్మాణ పనుల జాప్యంపై అసంతృప్తి.. అలసత్వం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన సీఎం రేవంత్ రెడ్డి**



**కొడంగల్ జులై 21 ప్రజా జ్యోతి న్యూస్** :వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని హకీంపేట్ లో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనుల పురోగతిని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మంగళవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. నిర్మాణ పనులు ఆశించిన వేగంతో సాగకపోవడంపై సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.
ఎడ్యుకేషన్ హబ్‌లో చేపట్టిన అన్ని ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ప్రాజెక్టుకు సంబంధించిన నెలవారీ పురోగతి నివేదికలను క్రమం తప్పకుండా తనకు అందజేయాలని సూచించారు. పనుల్లో అలసత్వం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులను అవసరమైతే సస్పెండ్ చేయడానికీ వెనుకాడవద్దని ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు.హకీంపేట్ ఎడ్యుకేషన్ హబ్ కోసం భూములు కోల్పోయిన రైతులకు ఇవ్వాల్సిన నివాస ప్లాట్ల కేటాయింపులో జరుగుతున్న జాప్యంపై కూడా ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. లబ్ధిదారులందరికీ వచ్చే వారంలోపు ప్లాట్ల పట్టాలు అందజేసేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రాజెక్టు సహా ఎడ్యుకేషన్ హబ్‌లోని అన్ని పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సీఎం అధికారులకు స్పష్టం చేశారు. మక్తల్ – నారాయణపేట – ఎత్తిపోతల పథకానికి సంబంధించి అదనపు పంపుల ఏర్పాటుకు అవసరమైన సివిల్ పనులన్నింటినీ వర్క్ ఆర్డర్ ఇచ్చి పూర్తి చేయాలని ఆదేశించారు. భూసేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సెప్టెంబర్ లోగా భూ సేకరణ పూర్తి చేయాలని అవసరమైతే ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి భూసేకరణ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి వివిధ శాఖల అధికారులు ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్ , ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా , రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ , హౌసింగ్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ బిపి గౌతమ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ టీకే శ్రీదేవి , వైద్య కుటుంబ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చౌక్ , ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్ , ఇరిగేషన్ అండ్ కమాండ్ ఏరియా డెవలప్మెంట్ సెక్రటరీ శ్రీధర్ , టీజీ ఐసీసీ బీసీ వెల్ఫేర్ ఎండి శశాంక , కాడ అధికారి వెంకటరెడ్డి, రాష్ట్రస్థాయి ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ లు సంబంధిత శాఖల హెచ్ ఓ డి లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లి డివిజన్లో జరిగిన ఓటరు జాబితా ప్రత్యేక సర్ కార్యక్రమాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ జులై 21(ప్రజా జ్యోతి )** కొంపల్లి డివిజన్ పరిధిలోని జయభేరి పార్క్ సమీపంలోని పియర్సన్ స్కూల్ వద్ద నిర్వహించిన ప్రత్యేక ఓటరు జాబితా సర్వే (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) కార్యక్రమాన్ని కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక బీఎల్ఓలతో కలిసి ఓటరు నమోదు, సవరణలు, మార్పులు, కొత్త ఓటరు నమోదుకు సంబంధించిన ప్రక్రియను సమీక్షించారు. అనంతరం కాంగ్రెస్ నాయకుడు, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్ ఆధ్వర్యంలో ఓటర్లకు అవగాహన కల్పించి, ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించారు.అలాగే అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, వివరాల్లో మార్పులు లేదా సవరణలు అవసరమైతే సంబంధిత ఎన్యూమరేషన్ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఓటర్లకు అవసరమైన దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, ప్రతి అర్హ పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా ముందుకు రావాలని కూన శ్రీశైలం గౌడ్ పిలుపునిచ్చారు... కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమి దేవేందర్,కావలి గోపాల్,భాస్కర్, ఖదీర్, కిషోర్, నవీన్, ఉదయ్, నాగరాజు, బాలు, శ్రీను, రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# కల్వకుర్తి నియోజకవర్గంలో ఎస్ఐఆర్ను 100శాతం విజయవంతం చేయాలి

**ఇంటింటికి వెళ్లి ప్రతి ఓటును కాపాడేందుకు మనందరం కృషి చేయాలి**

**డూప్లికేట్ ఓట్లకు స్వస్తి చెప్పి...పారదర్శక ఎన్నికలకు నాంది పలకాలి**

**మనం చేసే పనితీరు,అభివృద్ధి కార్యక్రమాలపై ప్రతిపక్షాలు సైతం మనతో కలిసి పని చేయాలి**

**100శాతం ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేసిన బిఎల్ఏ,సూపర్వైజర్లకు రూ.1లక్ష ప్రైజ్ మనీ ఇస్తాం**

**కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**





**తలకొండపల్లి,జూలై 21 (ప్రజాజ్యోతి)** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని కల్వకుర్తి నియోజకవర్గంలో 100 శాతం అమలు అయ్యేలా బిఎల్ఎలు,సూపర్వైజర్లు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పారదర్శకంగా వ్యవహరించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.మంగళవారం తలకొండపల్లి మండలంలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్ లో భాగస్వామ్యం వహిస్తూ అందరూ సమిష్టిగా పనిచేస్తూ 'ఎస్ఐఆర్'ను కల్వకుర్తిలో 100 శాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని వీఎల్ఏలకు,సూపర్వైజర్లకు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు,నాయకులకు దిశా నిర్దేశం చేశారు.అర్హులైన ప్రతీ ఓటరు వివరాలు జాబితాలో నమోదయ్యేలా బీఎల్వోలు,బీఎల్ఏలు,నాయకులు కృషి చేయాలని కోరారు.ప్రతి ఓటరు మనకు ముఖ్యమైన వారే అని ఓటరు జాబితా లో పేర్లు,చిరునామాలు,ఇతర వివరాలను ప్రతీ ఒక్కరు పరిశీలించుకోవాలని,అవసరమైన సవరణలు ఉంటే నిర్ణీత గడువు ముందులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.మనం చేసే అభివృద్ధి సంక్షేమం పనితీరు పట్ల ప్రతిపక్షాలు సైతం మనతో కలిసి పనిచేయాలని ఆ దిశగా మనం ముందుకెళ్లాలని ఆయన కార్యకర్తలను,నాయకులను ఆదేశించారు.బాధ్యతయుతంగా ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని 100శాతం అద్భుతంగా పనిచేసిన వారికి రూ.1లక్ష రూపాయల ప్రైజ్ మనీ ఇస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు.అనంతరం కల్వకుర్తి ఇంచార్జ్ సంధ్యారెడ్డి మాట్లాడుతూ.....ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా సమర్థవంతంగా సాగేందుకు ప్రజలు,బీఎల్వోలు, సూపర్వైజర్లు,ప్రజాప్రతినిధులు స మన్వయంతో పని చేయాలని వారు కోరారు.రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియలో కల్వకుర్తి ఇప్పటికి ముందంజలో ఉందని దీనిపట్ల రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు.ఎమ్మెల్యే అందరికీ అందుబాటులో ఉంటారని అభివృద్ధి సంక్షేమమే ఆయన లక్ష్యంగా పనిచేస్తున్నారని వారు కొనియాడారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో అద్భుతంగా ప్రతిభ కనపరిచిన వారికి రాహుల్ గాంధీతో ఫోటో దిగే అవకాశాన్ని కల్పిస్తామని సంధ్యారెడ్డి హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే సహకారంతో త్వరలో ప్రతి మండలంలో మీటింగ్ తోపాటు ఇప్పటికప్పుడు సూపర్వైజర్లతో జూమ్ మీటింగ్ ఏర్పాటు చేస్తానని వారన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్,ఏఎంసి మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నరసింహ,డిసిసి ప్రధాన కార్యదర్శి డప్పు రఘురాములు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి,ఏఎంసి వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,సర్పంచులు కడారి రామకృష్ణ యాదవ్,అవురుచింతల రమేష్,ఏఎంసి డైరెక్టర్లు అంజయ్య గుప్తా,శ్యాంసుందర్ రెడ్డి,చర్ల వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భగవాన్ రెడ్డి,డేవిడ్ రేణు రెడ్డి,అవంచ నర్సింహారెడ్డి,తిరుపతి ముదిరాజ్,రాజు,రాఘవేందర్ గౌడ్,మచ్చేందర్,రఘుపతి రెడ్డి,శివకుమార్,ఏదుల మహేష్ పవన్ తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధితో రూ.2.50 లక్షల వైద్యసాయం

.సంపంగి మల్లేష్‌కు ఎల్ఓసీ పత్రం అందజేసిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ ఎన్. శ్రీగణేష్



**బోయిన్ పల్లి, జూలై 21 (ప్రజా జ్యోతి):** తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కంటోన్మెంట్ నియోజకవర్గం తిరుమలగిరికి చెందిన సంపంగి మల్లేష్ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 2.50 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ పత్రాన్ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ ఎన్. శ్రీగణేష్ అందజేశారు.
సంపంగి మల్లేష్ తీవ్రమైన వెన్నుముక సమస్యతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య చికిత్సకు భారీగా ఖర్చవుతుండటంతో కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను కలిసి ఆర్థిక సహాయం అందించాలని కోరారు.బాధితుడి పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 2.50 లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించి, ఆ పత్రాన్ని బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుతూ, అత్యవసర సమయంలో తమకు అండగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలిపారు.అలాగే పేదల వైద్య అవసరాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చేయూత అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.

# వెంకట సాయి నగర్ కాలనీ సీసీ రోడ్లకు ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి చొరవ

**కాలనీ సమస్యలపై వినతిపత్రం అందజేసిన కాలనీ అధ్యక్షుడు ఏ. విజయేందర్ రెడ్డి**



**ఉప్పల్,జులై21,(ప్రజాజ్యోతి):** వెంకట సాయి నగర్ కాలనీలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లను తక్షణమే మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతూ కాలనీ అధ్యక్షుడు, ఏ. విజయేందర్ రెడ్డి ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విజయేందర్ రెడ్డి కాలనీలోని పలు అంతర్గత వీధులు ఇప్పటికీ మట్టి రోడ్లుగానే ఉండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వర్షాకాలంలో రోడ్లు పూర్తిగా బురదమయంగా మారి చిన్నారులు, వృద్ధులు, మహిళలు నిత్యావసర పనుల కోసం బయటకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు, ఇతర సేవా వాహనాలు కాలనీలోకి సులభంగా చేరుకోలేని పరిస్థితి నెలకొన్నదని వివరించారు. అదేవిధంగా రోడ్లు సరిగా లేకపోవడంతో దుమ్ము, బురద కారణంగా ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. కాలనీలో నివసిస్తున్న వందలాది కుటుంబాలు సంవత్సరాలుగా సీసీ రోడ్ల కోసం ఎదురుచూస్తున్నాయని తెలిపారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి సమస్యను సానుకూలంగా పరిశీలించి వెంటనే స్పందించారు. కాలనీలో సీసీ రోడ్ల పనులకు సంబంధించిన ప్రతిపాదనలను వేగవంతం చేయాలని కోరుతూ సంబంధిత జోనల్ కమిషనర్‌కు వాట్సాప్ ద్వారా తన సిఫారసు లేఖను పంపించారు. కాలనీ మొత్తం రోడ్లకు సమగ్ర ఎస్టిమేషన్‌ను త్వరితగతిన పూర్తి చేసి, పరిపాలనా అనుమతులు మంజూరు చేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని ఎమ్మెల్యే పేర్కొంటూ, కాలనీలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి సీసీ రోడ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేసేలా ప్రత్యేకంగా పర్యవేక్షిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గంధం నాగేశ్వరరావు,ఎండి జాంగిర్ , కాలనీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మహేందర్ ముదిరాజ్ నియామకం

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తా

శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు నరసింహ ముదిరాజ్





**రాజేంద్రనగర్, జూలై 21 (ప్రజా జ్యోతి)** మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానని శంషాబాద్ మండల నూతన అధ్యక్షుడు చిలకమర్రి నరసింహ ముదిరాజ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా గండిగూడకు చెందిన చిలకమర్రి నరసింహ ముదిరాజ్ ను కాంగ్రెస్ అధిష్టానం నియామకం చేసింది. తనపై నమ్మకం ఉంచి మండల పార్టీ అధ్యక్షుడిగా నియమించిన పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి గార్లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. తనకు అప్పగించిన బాధ్యతకు తగిన న్యాయం చేస్తానన్నారు. ఎల్లప్పుడూ నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉండి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్తారా అన్నారు. కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి ఆదేశాలు ఇచ్చిన వాటిని తూచా తప్పకుండా పాఠశాల అన్నారు. ప్రతి ఒక కార్యకర్తలకు అండగా ఉంటాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయడమే కాకుండా, గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

# బాలానగర్ డివిజన్‌లో ఎస్ఐఆర్ ఫారాల పంపిణీ కార్యక్రమం.. బీఆర్ఎస్ నాయకుల భాగస్వామ్యం

**బాలానగర్, జూలై 21 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్ పరిధిలో భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా 49, 52 బూత్ నంబర్ల పరిధిలో ఎస్ఐఆర్ ఫారాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఓటర్లకు ఎస్ఐఆర్ ఫారాలను అందజేస్తూ, వాటిని సక్రమంగా నింపి నిర్దేశిత గడువులోపు సమర్పించాలని అవగాహన కల్పించారు. ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు నమోదై ఉండేలా, కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, ఇతర వివరాల సవరణల కోసం ఈ కార్యక్రమం ఎంతో ముఖ్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ బీఆర్ఎస్ యువజన నాయకులు సందీప్ గౌడ్, రాజేష్ గౌడ్, రిషికేష్ యాదవ్, మాజీ మహిళా అధ్యక్షురాలు కవితా కాతురాయి పాల్గొని ఓటర్లతో మాట్లాడారు. ప్రజలు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా తమ ఓటరు వివరాలను పరిశీలించి, అవసరమైన సవరణలు పూర్తి చేసుకోవాలని వారు సూచించారు. అలాగే, బూత్ లెవల్ అధికారి (బీఎల్ఓ) నర్సింగ్, శ్రీలక్ష్మి కూడా కార్యక్రమంలో పాల్గొని ఓటర్లకు ఫారాల పంపిణీతో పాటు వాటి వినియోగంపై పూర్తి వివరాలు తెలియజేశారు. ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ, ఫారాలు నింపే విధానాన్ని వివరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడైన పౌరుడు తన పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసుకోవాలని, ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్యకర్తలు, ఓటర్లు, ఎన్నికల సిబ్బంది



పాల్గొని ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వీరాంజనేయ స్వామి ఆశీస్సులు కల్వకుర్తి ప్రజలందరిపై ఉండాలి

బండలగడ్డ ఆంజనేయస్వామి ఆలయంలో కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

వేదమంత్రాలతో మారుమోగిన బండల గడ్డ వీరాంజనేయ స్వామి ఆలయం

ఆధ్యాత్మికత,ప్రశాంతకు నిలయాలు ఆలయాలు

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ

**తలకొండపల్లి,జూలై 21 (ప్రజాజ్యోతి)** వీరాంజనేయ స్వామి ఆశీస్సులు కల్వకుర్తి ప్రజలందరిపై ఉండాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.తలకొండపల్లి మండలంలోని గట్టుఇప్పలపల్లి గ్రామ పరిధిలో వెలిసిన ప్రసిద్ధి బండలగడ్డ వీరాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సతీమణి మాధవి రెడ్డిలు కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ నిర్వాహకులు,కమిటీ సభ్యులు ఆలయాన్ని పచ్చని తోరణాలతో రంగురంగుల పూలతో చూడముచ్చటగా అలంకరించారు.వేద పండితులు శరత్ చంద్ర ఆధ్వర్యంలో నవగ్రహ శాంతి పూజ,గణపతి హోమం,సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఎమ్మెల్యే దంపతులు కసిరెడ్డి నారాయణరెడ్డి వారి సతీమణి కసిరెడ్డి మాధవి రెడ్డిలు అలాగే తలకొండపల్లి మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి వారి





సతీమణి వసుంధరలు కూర్చొని భక్తిశ్రద్ధలతో హోమాన్ని నిర్వహించారు.అనంతరం భక్తులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ....వీరాంజనేయ స్వామి ఆశీస్సులు కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు.గట్టుఇప్పలపల్లి బండల గడ్డ ఆంజనేయస్వామిని దర్శించుకోవడం దైవానుగ్రహం అన్నారు.వారి కృప వల్లనే మనమందరం ప్రశాంతంగా ఉంటున్నామన్నారు.కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని,రైతుల పంటలు బాగా పండాలని,యువత ఉపాధి అవకాశాలు రావాలని ఆకాంక్షించారు.ఆలయానికి వచ్చిన



భక్తులందరికీ అన్నదానం వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జీనుకుంట్ల చంద్రశేఖర్,పిసిసి సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్,ఏఎంసి మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నరసింహ,డిసిసి ప్రధాన కార్యదర్శి డప్పు రఘురాములు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి,పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ పెరుమల్ల జంగయ్య,సర్పంచులు కడారి రామకృష్ణ యాదవ్,అవురుచింతల రమేష్,ఏఎంసి డైరెక్టర్లు అంజయ్య గుప్తా,శ్యాంసుందర్ రెడ్డి,చర్ల వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భగవాన్ రెడ్డి,పయ్యావుల రమేష్ యాదవ్,డేవిడ్,రేణు రెడ్డి,అవంచ నర్సింహారెడ్డి,కాకి కృష్ణ,సురెందర్ రెడ్డి ,ప్రదీప్ రెడ్డి,జీనుకుంట్ల భాస్కర్,తిరుపతి ముదిరాజ్,రాజు,రాఘవేందర్ గౌడ్,మచ్చేందర్,రఘుపతి రెడ్డి,శివకుమార్,ఏదుల మహేష్,పవన్ మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపునకు అభిప్రాయాల సేకరణ

జర్నలిస్టులు,అడ్వకేట్లు, డాక్టర్లతో కమిటీ సమావేశం

**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 21(ప్రజాజ్యోతి)** తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు, అడ్వకేట్ లు, వైద్యులు పోషించిన పాత్రను గుర్తిస్తూ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియలో భాగంగా హైదరాబాదులోని తెలంగాణ అమరవీరుల స్మారకం(అమర జ్యోతి) లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో వివిధ వర్గాల ప్రతినిధుల నుంచి అభిప్రాయాలు సూచనలు స్వీకరించారు. కమిటీ చైర్మన్ కే. కేశవరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యులు ప్రొఫెసర్ ఎం. కోదండరాం,అద్దంకి దయాకర్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్న జర్నలిస్టులు న్యాయవాదులు వైద్యులు ప్రజాసంఘాల ప్రతినిధుల సేవలను గుర్తించి వారి వివరాలను సమగ్రంగా నమోదు చేయాల్సిన అవసరాన్ని కమిటీ సభ్యులు ప్రస్తావించారు. ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను పారదర్శకంగా చేపట్టేందుకు అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటామని, అవసరమైతే మరిన్ని సంప్రదింపుల సమావేశాలు నిర్వహిస్తామని కమిటీ



వెల్లడించింది.తెలంగాణ ఉద్యమ చరిత్రను భావితరాలకు అందించే విధంగా సమగ్ర నివేదిక రూపొందించడమే లక్ష్యమని సభ్యులు పేర్కొన్నారు.2001 నుంచి 2014 వరకు ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్న వారి వివరాలను నమోదు చేయడం,జర్నలిస్టులు న్యాయవాదులు వైద్యులు ఇతర ప్రజా సంఘాల ప్రతినిధుల నుంచి సూచనలు స్వీకరించడం, భవిష్యత్తులో ఉద్యమకారుల గౌరవం సంక్షేమ చర్యలపై ప్రభుత్వానికి సిఫార్సులు అందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేసిన జర్నలిస్టులను ప్రభుత్వం గుర్తించి వారికి గుర్తింపు పత్రాలను అందించాలని,ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను జర్నలిస్టులకు వర్తింపజేయాలని, అర్హులైన



జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ పథకం కింద నిధులు కేటాయించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కేకే కమిటీకి తెలంగాణ జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు క్రాంతి కుమార్, తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్,రాష్ట్ర నాయకులు యోగి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గాదం రమేష్,రంగారెడ్డి జిల్లా తెలంగాణ జర్నలిస్టుల ఫోరం( టీజేఎఫ్) సహాయ కార్యదర్శి పల్లె వెంకన్న, సీనియర్ జర్నలిస్ట్ దార్ల. శ్రీనివాస్,రాపోలు లింగస్వామి,ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు చేపట్టిన లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ నూతన కమిటీ

అధ్యక్షులుగా రవికుమార్,

కార్యదర్శిగా మహంకాళి రావు, కోశాధికారి గా కర్ణ శ్రీనివాస్ ఎన్నిక

ప్రమాణం చేసిన 30 మంది బోర్డు ఆఫ్ డైరెక్టర్

క్లబ్ సేవలను కొనియాడిన వక్తలు

**(కుత్బుల్లాపూర్. 21 జూలై ప్రజా జ్యోతి )** లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ నూతన కమిటీ అధ్యక్షులు గా రవి కుమార్ అనుముల శెట్టి పదవి బాధ్యతలు చేపట్టారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ 15 వ ఇన్స్టాలేషన్ కార్యక్రమం జీడీమెట్ల లోని జెఐఏ హాల్ లో జరిగింది. నూతన కమిటీ చే 320 బి ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అవంతి రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి జిఏటి ఏరియా లీడర్ ఆవుల గోపాలరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 320బి డిస్ట్రిక్ట్ లో సికింద్రాబాద్ నార్త్ కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. మల్లా రెడ్డి అస్పత్రి వద్ద నిరంతరాయంగా ఉదయం బ్రేక్ ఫాస్ట్ అందించడం గొప్ప విషయం అన్నారు.



సేవా కార్యక్రమాలు చేపట్టడం లో క్లబ్ లోని ప్రతి సభ్యుడు ముందుంటారని కొనియాడారు. నూతన కమిటీ కార్యదర్శి గా మహంకాళి రావు, కోశాధికారి గా కర్ణ శ్రీనివాస్ లతో పాటు 30 మంది బోర్డు ఆఫ్ డైరెక్టర్ లు బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో ప్రత్యేక వ్యక్త గా మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ మామిడాల శ్రీనివాస్, 320 బి సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చల్లా శ్రీనివాస్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఆంజనేయులు, లయన్స్ క్లబ్ ముఖ్యులు రాజేంద్ర ప్రసాద్, దీపక్ బట్టాచార్య, విజయ్ కుమార్ శెట్టి, వినోద్ జాదవ్, ఫ్రాన్సస్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

-17 సంవత్సరాల అనంతరం కలుసుకున్న పూర్వ విద్యార్థులు





**తాండూరు జులై 21 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం అంతారం గ్రామ శివారులోని ఓ ఫామ్ హౌస్ తోటలో 2008-2009 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం రోజు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తాండూర్ పట్టణంలోని జూనియర్ కళాశాల, పాఠశాలలో 2008-2009 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఉన్నత విద్య చదువుల కోసం వివిధ ప్రాంతాలకు వెళ్లి ఉన్నత చదువులు పూర్తి చేసినట్లు చెప్పారు.పూర్వ విద్యార్థులలో కొందరు ప్రభుత్వ ఉద్యోగులుగా మరికొందరు వివిధ విభాగలలో స్థిర పడ్డట్లు చెప్పారు. తాండూరు మండలం అంతారం గుట్టపైన ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం లో ఒకరికొకరు పలకరించుకొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శిరీష, అనురాధ, అంబమ్మ,జ్యోతి, సౌందర్య,వెంకటమ్మ, యాస్మిన్, రేణుక,వీరన్న, వెంకటేష్, ప్రవీణ్,రహిమాన్ హర్షిత్ వీరేష్, సతీష్, రామకృష్ణ,వినోద్,ఆశ,అనిత,తదితరులు ఉన్నారు.

# భీమ బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ ఫెస్టివల్

**హైదరాబాద్, జూలై 21 (ప్రజా జ్యోతి) :** భారత దేశంలోని ప్రముఖ ఆభరణాల సంస్థ భీమ జ్యువెలర్స్ జూలై 9 నుంచి ఆగస్టు 9 వరకు అన్ని షోరూమ్‌లలో 'భీమ బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ ఫెస్టివల్' నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ మేకింగ్ ఛార్జీలపై 100 శాతం వరకు తగ్గింపు, ప్రతి క్యారెట్ డైమండ్ కొనుగోలుపై రూ.5 వేల క్యాష్‌బ్యాక్, డైమండ్ ఎక్స్ఛేంజ్‌పై



అదనంగా రూ.5 వేల అర్హత గల కొనుగోళ్లపై 24 క్యారెట్ల గోల్డ్ బార్తో పాటు బిఎండబ్ల్యూ ఎక్స్-1 కారు గెలుచుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. బ్రైడల్, సాలిటైర్, సమకాలీన, రోజువారీ వినియోగానికి అనువైన ధృవీకరించబడిన డైమండ్ ఆభరణాలు ఈ ఉత్సవంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ ఆఫర్లకు నిబంధనలు వర్తిస్తాయని పేర్కొన్నారు.

# శంషాబాద్ లో తీవ్ర కలకలం

ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్ ఎయిర్ పోర్ట్ కాలనీ బ్రిడ్జి వద్ద సంచిలో శిశువు





**రాజేంద్రనగర్, జూలై 21 (ప్రజా జ్యోతి)** ఓ తెల్లటి సంచిలో ఓ నవజాత ఆడ శిశు వును గుర్తు తెలియని వ్యక్తులు వదిలి వెళ్ళిన ఘటన శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్ ఎయిర్పోర్ట్ కాలనీ బ్రిడ్జి వద్ద తీవ్ర కలకలం సృష్టించింది. పోలీసుల వివరాల ప్రకారం మంగళవారం ఉదయం డయల్-100కు సమాచారం అందడంతో ఆర్జీఐఏ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ ఒకటి నుంచి రెండు రోజుల వయస్సు ఉన్నట్లు భావిస్తున్న నవజాత ఆడ శిశువును ఓ తెల్లటి సంచిలో గుర్తించి వెంటనే శంషాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన సంరక్షణ కోసం అమర్ పేట్ లోని శిశు విహార్కు తరలించారు. శిశువును రోడ్డుపక్కన వదిలి వెళ్లిన గుర్తు తెలియని వ్యక్తుల పై కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ శిశు వు గురించి ఎవరికైనా సమాచారం ఉంటే ఆర్జీఐఏ పోలీస్ స్టేషనను,ఆర్జీఐఏ సిఐ సంజీవ్ 8712663310,లేదా ఎస్సై ఇంద్రసేనారెడ్డి 8712663313 నంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని పోలీసులు కోరారు.

# ఘనంగా బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పూడూరి జితేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు




**ఉప్పల్,జూలై21,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పూడూరి జితేందర్‌రెడ్డి(ఉప్పల్ పీజేఆర్) జన్మదిన వేడుకలు ఉప్పల్‌లోని హనుమసాయినగర్‌లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి హాజరై కేక్ కట్ చేయించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉప్పల్, బీరప్పగడ్డ, చిలుకానగర్ డివిజన్లకు చెందిన యువకులు భారీగా హాజరై జితేందర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# యువనేత అభిషేక్ రెడ్డి నేతృత్వంలో యువ చైతన్యానికి నాంది!

ఒకే వేదికపై మోటివేషన్ కెరీర్ అవగాహన...
ఆకెళ్ళ రాఘవేంద్ర మోటివేషనల్ సెషన్...
ఉద్యోగావకాశాలు, డ్రగ్స్ నియంత్రణపై అవగాహన...
సోషల్ మీడియా సద్వినియోగంపై ప్రజెంటేషన్...
గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కార్యక్రమం...



**ఇబ్రహీంపట్నం జూలై 21 ప్రజాజ్యోతి:** యువనేత మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి నేతృత్వంలో యువతకు స్ఫూర్తినిచ్చే "యువ చైతన్య వేదిక" కార్యక్రమం ఈనెల 23న గురువారం బొంగ్లూర్ క్రాస్ రోడ్‌లోని ప్రమీద గార్డెన్స్ వేదికగా ఘనంగా నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి తెలిపారు.. గురువారం ప్రారంభం కానున్న ఈ కార్యక్రమంలో ప్రముఖ మోటివేషన్ స్పీకర్ ఆకెళ్ళ రాఘవేంద్ర పాల్గొని, యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా, లక్ష్యసాధన దిశగా ముందుకు నడిపించేలా విలువైన సందేశాలను అందించనున్నారని అభిషేక్ రెడ్డి అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేటి యువతకు అత్యంత అవసరమైన ఉద్యోగ అవకాశాలు, డ్రగ్స్ మహమ్మారి నిర్మూలన, సోషల్ మీడియాను సద్వినియోగం చేసుకునే విధానం, వ్యక్తిత్వ వికాసం, కెరీర్ మార్గదర్శకం వంటి కీలక అంశాలపై ఆయా రంగాల నిపుణులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి. యువత ఉత్సాహంగా పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని ఆయన కోరారు.

# చంద్రధనలో విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం



**తలకొండపల్లి,జూలై 21 (ప్రజాజ్యోతి)** చంద్రదన గ్రామ పంచాయతీలో గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ,కామినేని హాస్పిటల్ ఎల్.బి.నగర్ వారి సహకారంతో గ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం మంగళవారం విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు రక్తపోటు (బీపీ),మధుమేహం (షుగర్),కంటి సంబంధిత సమస్యలపై వైద్య పరీక్షలు నిర్వహించి దాదాపు 220 మందికి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.అలాగే జ్వరం,జలుబు,శారీరక బలహీనత,నొప్పులు తదితర సాధారణ ఆరోగ్య సమస్యలకు అవసరమైన మందులను పూర్తిగా ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...గ్రామ ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యమనే సంకల్పంతో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరం గ్రామస్థులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని వారన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కామినేని హాస్పిటల్ ఎల్.బి.నగర్ వైద్య బృందానికి గ్రామ ప్రజలు మరియు గ్రామ పంచాయతీ తరుపున సర్పంచ్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎన్నెడ్ల రవీందర్ రెడ్డి,గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి,వార్డు సభ్యులు ఓర్సు రాజు,అజయ్ యాదవ్,ఓర్సు బాలరాజ్,వీఆర్ఏ చంద్రమౌళి,పాలాది కృష్ణయ్య,సుధాకర్ రెడ్డి,డాక్టర్లు,ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు.

# ఘనంగా శ్రీ ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం

ఓల్డ్ బోయిన్‌పల్లి--హస్మత్‌పేట్‌లో తొలిసారిగా వైభవంగా నిర్వహణ
వేలాది మంది భక్తుల పాల్గొనిక



**బోయిన్‌పల్లి,జూలై21.(ప్రజా జ్యోతి):** శ్రీ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ శ్రీ శివదుర్గ ఎల్లమ్మ తల్లి ఆలయంలో ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త దండుగుల పార్వతి యాదగిరి తెలిపారు.ఆలయ శివ పంతులు, ఒగ్గుకథ కళాకారుడు బండారు భిక్షపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ మహోత్సవం కన్నుల పండువగా సాగింది. ప్రత్యేక పూజలు, మంగళహారతులు, శివసత్తుల సేవలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.ఈ సందర్భంగా దండుగుల యాదగిరి మాట్లాడుతూ, బల్కంపేట ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవాల స్ఫూర్తితో ఓల్డ్ బోయిన్‌పల్లి, హస్మత్‌పేట్ డివిజన్‌లలో తొలిసారిగా శ్రీ ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఈ ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించి భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ దండుగుల అమూల్య, దండుగుల లక్ష్మి శివశంకర్, సందీప్, రమణ, బాలరాజు, కనకరాజు, నర్సింగ్‌రావు, దశరథ్, సత్యనారాయణ, స్వామి, షహేన్షా, మల్లికార్జున్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వేలాదిమంది భక్తులు హాజరై శ్రీ ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన నాచారం విద్యార్థి జూపల్లి కృత్విక్‌కు ఘన సన్మానం



**ఉప్పల్,జులై21,(ప్రజాజ్యోతి):** విజన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ మరియు జె.ఆర్. ఇంటర్నేషనల్ తైక్వాండో అకాడమీ (భారతదేశం) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచంలోనే అతిపెద్ద కరాటే ప్రదర్శన విజయవంతంగా నిర్వహించబడింది. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో మొత్తం 1,212 మంది మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారులు పాల్గొని విశేష ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమంలో కోచ్ రాజశేఖర్ రెడ్డి శిక్షణలో నాచారం డివిజన్‌కు చెందిన జూపల్లి కృత్విక్ పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు ప్రదర్శనలో విశిష్ట ప్రతిభ కనబరిచిన ఎంపిక చేసిన క్రీడాకారులకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్లు ప్రదానం చేయగా, జూపల్లి కృత్విక్ కూడా ఆ గౌరవాన్ని దక్కించుకోవడంతో పాటు గోల్డ్ మెడల్ సాధించి నాచారం డివిజన్‌కు గర్వకారణంగా నిలిచారు.ఈ విశిష్ట విజయాన్ని పురస్కరించుకొని నాచారం డివిజన్ మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ జూపల్లి కృత్విక్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి తెలుగు రాష్ట్రాలకు, దేశానికి మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సన్మాన కార్యక్రమంలో జూపల్లి కృత్విక్ తండ్రి జూపల్లి బాలరాజ్, తల్లి జూపల్లి అనిత, సుతిక్ష తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్ కలిసిన ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

ఉప్పల్ రామంతపూర్ చెరువుల అభివృద్ధిపై చర్చ



**ఉప్పల్,జూలై21,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో ఇటీవల హైడ్రా చేపట్టిన ఉప్పల్ నల్లచెరువు రామంతపూర్ పెద్ద చెరువు హెచ్ఎంటి నగర్ చెరువు కాప్రా చెరువు ల అభివృద్ధిపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ తో చర్చించడం జరిగింది నీటినిలువ సామర్థ్యం పెంపు సరిహద్దులు పరిరక్షణ , టి డి ఆర్ కేటాయింపులు గుడిసెలలో నివాసముంటున్న వారి పునరావాసం సుందరీకరణ పనులపై కూడా ఒక ఇంజనీర్ గా మాజీ శాసన సభ్యుడిగా పని సూచనలను చేయగా వాటిని స్వాగతించి స్వీకరించడం జరిగింది ఈ సందర్భంగా త్వరలోనే రామంతపూర్ చిన్న చెరువు నాచారం ఎర్రగుంట చెరువును కూడా చేపట్టనున్నట్లు ప్రభాకర్ కు తెలియజేశారు . చెరువుల అప్ స్ట్రీమ్ పైనే ఎస్టిపిల నిర్మాణం కూడా జరిగేటట్టుగా చూడాలని ప్రభాకరు హైడ్రా కమిషనర్ ని కోరారు

# పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలి

నూతన కాంగ్రెస్ నాయకులకు శుభాకాంక్షలు తెలిపిన భీమ్ భరత్





**చేవెళ్ల, జూలై 21 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గంలోని నూతనంగా నియమితులైన మండల, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీలు, సెక్రటరీలు మంగళవారం చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పామేన భీమ్ భరత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. పార్టీ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ నూతన నాయకులను శాలువాలతో సత్కరించి అభినందించారు. కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేస్తూ, పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ప్రజలకు చేరువగా ఉంటూ పార్టీ బలోపేతానికి సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ రాం చంద్రయ్య, జిల్లా సెక్రటరీలు బర్ల యాదయ్య, శ్రీకాంత్ రెడ్డి, మాణిక్యం, షాబాద్ మండల అధ్యక్షుడు గుడుపల్లి పెంటరెడ్డి, మొయినాబాద్ మండల అధ్యక్షుడు బి. సత్యనారాయణ, మొయినాబాద్ మున్సిపల్ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, మానయ్య, కేబుల్ రాజు, కంజర్ల భాస్కర్, సురంగల్ కౌన్సిలర్ వెంకట్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన

ఉచిత అరువు పై వాహనదారుడు కి హెల్మెట్





**ఉప్పల్ జులై 21(ప్రజాజ్యోతి) :** ఉప్పల్ రింగ్ రోడ్డులో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో హెల్మెట్ లేకుండా బైక్ మీద వెళుతున్నప్పుడు ట్రాఫిక్ పోలీసులు కనిపిస్తే చాలు 'వామ్మో! చలానా పడుతుందేమో' అని భయపడే పరిస్థితి నుంచి మల్కాజిగిరి కమిషనరేట్ ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు చెక్ పెట్టారు.మాకు మీ డబ్బులు వద్దు.. మీ ప్రాణాలు ముఖ్యం' అంటూ రాష్ట్రంలోనే తొలిసారిగా హెల్మెట్ బ్యాంక్ కాన్సెప్?టకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంతో వాహనదారుల్లో హెల్మెట్ ప్రాధాన్యంపై అవగాహన పెరిగింది.ద్విచక్ర వాహనదారులు ఎవరైనా హెల్మెట్ లేకుండా రహదారులపై కనిపిస్తే జరిమానా విధించకుండా వాహనదారుడి పేరు, ఫోన్ నంబరు, బైక్‌నంబరు వంటి ప్రాథమిక వివరాలు, డాక్యుమెంట్లను తీసుకొని హెల్మెట్‌ను ఉచితంగా అరువుకు ఇస్తారు. దాన్ని ధరించి గమ్యస్థానానికి చేరుకోవచ్చు. ఆ తర్వాత ఆ వాహనదారు సొంత హెల్మెట్‌ను కొనుగోలు చేసి, అరువు తీసుకున్న హెల్మెట్‌ను 24 గంటల్లోగా తిరిగి అందజేయాలి. ఒకవేళ హెల్మెట్ తిరిగి ఇవ్వకపోయినా లేదా మళ్లీ హెల్మెట్ లేకుండా వాహనం నడిపిస్తూ పోలీసులకు చిక్కినా భారీ జరిమానా విధిస్తారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించి, రోడ్డు ప్రమాదాలను నివారించాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్ ఏసీపీ సంపత్ కుమార్ ఇన్స్పెక్టర్ నాగరాజు, గోవర్ధన్ ట్రాఫిక్ పోలీసు సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

# "సర్" ప్రక్రియ సాఫీగా సాగేలా సహాయ కేంద్రాలు పని చేయాలి.

కాంగ్రెస్ శ్రేణులకు మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పిలుపు




**ఉప్పల్ జూలై 21 ప్రజా జ్యోతి** సర్ ప్రక్రియ సాఫీగా, వేగవంతంగా సాగేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలని ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఉప్పల్ కచ్చిర్ స్కూల్ వద్ద కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఈగ ఆంజనేయులు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్ సహాయ కేంద్రాన్ని ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. నిజమైన ఓటర్లకు సర్ ప్రక్రియతో ఎలాంటి నష్టం లేకుండా చూడాలని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు. బీఎల్ఓతో సమన్వయం చేసుకుంటూ ఓటర్లకు సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఈగ ఆంజనేయులు ముదిరాజ్, బజారు జగన్నాథ్ గౌడ్, తుమ్మల దేవి రెడ్డి,సల్లా ప్రభాకర్ రెడ్డి,మంద మురళి కృష్ణ రెడ్డి, మాశెట్టి రాఘవేందర్ భూత్కూరి మదన్ గౌడ్ కన్నమైన నరేష్, భాస్కర్ రెడ్డి. గోరిగ మహేష్.అలుగుల అనిల్. బచ్చా రాము రాంరెడ్డి రంగుల శేఖర్,ముదిగొండ రవి,ప్రశాంత్ రెడ్డి ,మినంపల్లి కిషోర్ ,చంద్రశేఖర్ రెడ్డి విజయ్ ఆసిఫ్,బట్కిరి కుమార్ తైసిన్ మోసిన్,అతిఫ్,వహీద్,ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# నిరసనకారులపై లాఠీచార్జి హేయమైన చర్య

సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు మక్బూల్



**చేవెళ్ల, జూలై 21(ప్రజా జ్యోతి):** ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరవధిక దీక్ష చేస్తున్న ప్రముఖ పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్‌ను బలవంతంగా ఆస్పత్రికి తరలించడం, నిరసనకారులపై పోలీసులు లాఠీచార్జి చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు మక్బూల్ ఖండించారు. మంగళవారం చేవెళ్లలో ఆయన మాట్లాడుతూ.. నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన దీక్షను పోలీసులు భగ్నం చేయడం దుర్మార్గమని అన్నారు. తెల్లవారుజామున భారీ సంఖ్యలో పోలీసులు దీక్షా శిబిరానికి చేరుకుని వాటర్ క్యానన్లు, రబ్బరు బుల్లెట్లతో నిరసనకారులను చెదరగొట్టారని ఆరోపించారు. కదల్లేని స్థితిలో ఉన్న వాంగ్‌చుక్‌ను బలవంతంగా ఆస్పత్రికి తరలించడం ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘన అని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, ఢిల్లీ పోలీసులు కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లోనే వ్యవహరించినట్లు కనిపిస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును అణచివేసే చర్యలను వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యే సమక్షంలో అజీజ్ జన్మదిన వేడుకలు



**తలకొండపల్లి,జూలై 21 (ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వెల్జాల్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ అజీజ్ జన్మదిన వేడుకలు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అజీజ్ కు ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐఆర్ ఇన్చార్జ్ సంధ్యారెడ్డి, ఎమ్మెల్యే సతీమణి కసిరెడ్డి మాధవి రెడ్డి,పిసిసి సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్,తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి రఘురాములు,నాయకులు,భగవాన్ రెడ్డి ,అంజయ్య గుప్తా,శ్రీనివాస్ రెడ్డి,రమేష్ యాదవ్,డేవిడ్,ఆరిఫ్, ప్రదీప్ రెడ్డి,రాజేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు...

# సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ

## సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 21(ప్రజాజ్యోతి)** విద్యార్థుల న్యాయమైన డిమాండ్లకు కేంద్ర ప్రభుత్వం లాఠీలతో సమాధానం చెప్పిందని ఢిల్లీలో విద్యార్థులపై,నిరసనకారులపై పోలీసుల దాడి హిట్లర్ పాలనను తలపించిందని దాడిని తీవ్రంగా ఖండిస్తూ మంగళవారం నాడు భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి లు ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ పరీక్ష నిర్వహణలో అవకతవకలు,పేపర్ లీకేజీలపై బాధ్యత వహించి,కేంద్ర విద్యాశాఖ మంత్రి దర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనీ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో చేపట్టిన 'చలో సంసద్' నిరసన కార్యక్రమంలో విద్యార్థుల పట్ల,యువత మరియు ఇతర నిరసనకారుల పట్ల అత్యంత క్రూరంగా,దారుణంగా పోలీసులు లాఠీచార్జి చేయడం,బాష్పవాయువు ప్రయోగించడం మోడీ,అమిత్ షా ల అసమర్ధతకి నిదర్శనమని మండిపడ్డారు.ఢిల్లీ సంఘటనలో పోలీసులతో పాటు పోలీసుల ముసుగులో ఉన్న మతోన్మాద గుండాలు కూడా విద్యార్థులపై అత్యంత పాషావీకంగా దాడి చేసి గాయపరిచారని మండిపడ్డారు.ప్రజాస్వామ్య దేశంలో తమ సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా నిరసన తెలియజేయడం,ప్రభుత్వాన్ని ప్రశ్నించడం పౌరుల ప్రజాస్వామిక హక్కు అని.విద్యార్థుల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాల్సిన ప్రభుత్వం,వారి గొంతులను పోలీసు బలప్రయోగంతో అణచివేయడానికి ప్రయత్నించడం ఆందోళనకరమని.ముఖ్యంగా యువత భవిష్యత్తును ప్రభావితం చేసే పరీక్షల నిర్వహణలో పారదర్శకత,జవాబుదారీతనం ఉండాలన్నారు.ఈ ఘటనకు దారితీసిన పరిస్థితులపై స్వతంత్ర,నిష్పాక్షిక విచారణ జరిపి,నిరసనకారులపై జరిగిన అనవసరమైన లేదా మితిమీరిన బలప్రయోగానికి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,గాయపడిన విద్యార్థులు మరియు ఇతర నిరసనకారులకు మెరుగైన వైద్య



సహాయం అందించడంతో పాటు, అదుపులోకి తీసుకున్న వారిపై చట్టవిరుద్ధమైన చర్యలు జరగకుండా వారి హక్కులను పరిరక్షించాలని యువత గొంతును అణచివేయడం ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడమేనని,కేంద్ర ప్రభుత్వం తక్షణమే విద్యార్థి ప్రతినిధులతో తక్షణమే చర్చలు జరిపి,వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని,హిట్లర్ పాలనను తలపించిన అప్రజాస్వామిక ఢిల్లీ ఘటనకు బాధ్యత వహిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాజీనామా చేయాలనీ ఆందోజు రవీంద్ర చారీ,ముత్యాల యాదిరెడ్డి డిమాండ్ చేశారు.

# నూతన కాంగ్రెస్ అధ్యక్షులకు ఎమ్మెల్యే సన్మానం

**చేవెళ్ల, జూలై 21(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడిగా బి. శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా తిప్పని గిరిధర్ రెడ్డి నియమితులైన సందర్భంగా మంగళవారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. కాంగ్రెస్ సిద్ధాంతాలు, ఆశయాలను ప్రతి గ్రామానికి తీసుకెళ్లి కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పనిచేయాలన్నారు. పార్టీ అధిష్ఠానం మీపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిందని, ఆ విశ్వాసాన్ని నిలబెట్టేలా ప్రజలకు చేరువై సేవలందించాలని సూచించారు. కార్యకర్తలే పార్టీకి బలమని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని కోరారు. నూతన మున్సిపల్ అధ్యక్షుడు బి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. తమపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి, ఎమ్మెల్యే కాలె యాదయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తూ ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు సాగుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, సొసైటీ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, మాజీ డిసిసి ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి, కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, దావల్ గారి గోపాల్ రెడ్డి, ఫైండ్ల మధుసూదన్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మాజీ వైస్ ఎంపీపీ శివప్రసాద్, మాజీ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి మాజీ సర్పంచులు రెడ్డి శెట్టి మధుసూదన్ గుప్తా పడాల ప్రభాకర్ ముత్తంగి రాజశేఖర్, మాజీ ఎంపిటిసి గుండాల రాములు, బక్కారెడ్డి రవీందర్ రెడ్డి ఎల్లయ్య చేవెళ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్ధన్ మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్,



నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, మద్దెల చింటూ, అత్తెలి రవీందర్ రెడ్డి, నరేందర్ గౌడ్ మైనార్టీ నాయకులు అబ్దుల్ గని రవీందర్ తాజుద్దీన్ శ్రీనివాస్ సాయికుమార్ పాల్గొని అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు.

# తలకొండపల్లిలో ఘనంగా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఖర్గే జన్మదిన వేడుకలు

## ప్రజల గుండెల్లో నిలిచిన జననాయకుడు ఖర్గే

## కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే సేవలు వెలకట్టలేనివి

## తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి

**తలకొండపల్లి,జూలై 21 (ప్రజాజ్యోతి)** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానుల మధ్య ఖర్గే జన్మదిన వేడుకలు కాసు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని ఖర్గేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..ఖర్గే తన రాజకీయ జీవితమంతా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసమే అంకితమయ్యారని తెలిపారు.కేంద్ర మంత్రిగా,రాష్ట్ర నేతగా,ప్రస్తుతం ఏఐసీసీ అధ్యక్షుడిగా ఆయన అందించిన సేవలు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినవని కొనియాడారు.రైతులకు, కార్మికులకు, మహిళలకు అండగా నిలిచిన నాయకుడు ఖర్గే అనీ పేర్కొన్నారు.కులమతాలకు అతీతంగా అందరినీ కలుపుకొని నడిచే గొప్ప వ్యక్తిత్వం ఆయన సొంతమని ఉన్నారు.ఆయన మార్గదర్శకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా ప్రజల్లోకి వెళ్లి, ప్రజా సమస్యలపై పోరాడుతుంది అని అన్నారు.అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ యాట గీత నరసింహ,వైస్ చైర్మన్ గూడూరి భాస్కర్ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి రఘురాములు,పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి,మార్కెట్ డైరెక్టర్లు



అంజయ్య,అజీమ్,శ్యాంసుందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్,కాడమోని శ్రీశైలం,మాజీ ఎంపిటిసి జోగు రమేష్,రాములు,డేవిడ్,అవంఛ నరసింహ రాజు రెడ్డి,గ్రామ అధ్యక్షుడు రమేష్,తిరుపతయ్య ముదిరాజ్,మీసేవ మల్లేష్,పోతుగంటి గణేష్,పుట్ట పాండు,కటిక వెంకటేష్,పోతుగంటి సురేష్,శ్రీను,మైసయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజలకు అండగా నిలవాలి: హరివర్ధన్ రెడ్డి

**మేడ్చల్, జూలై 21 (ప్రజాజ్యోతి):** ఉమ్మడి మేడ్చల్ మండల పరిధిలోని ఎల్లంపేట్ మున్సిపల్,సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 297, 298, 299 డివిజన్లలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీలు, డివిజన్ అధ్యక్షులతో గుండ్లపోచంపల్లిలోని ఓ ప్రైవేట్ ఫామ్‌హౌస్‌లో సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి పాల్గొని పార్టీ శ్రేణులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో అర్హులైన ప్రతి ఓటరికి అవసరమైన సహకారం అందిస్తూ, వారి ఓటు హక్కులు పరిరక్షించేలా కాంగ్రెస్ నాయకులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎస్ఐఆర్ విధానం ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా ఉందని, కాంగ్రెస్ పార్టీకి సంప్రదాయంగా మద్దతు ఇచ్చే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ఓట్లను తగ్గించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. మేడ్చల్ నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఇప్పటికే 43.6 శాతం పూర్తైందని తెలిపారు. ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి ఎంతో విలువైనదని పేర్కొన్న హరివర్ధన్ రెడ్డి, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన ప్రజల ఓటు హక్కులను పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని పార్టీ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉప అధ్యక్షుడు బాల్ రెడ్డి, జిల్లా నాయకులు మహేష్ గౌడ్, సత్యనారాయణ, ఓబీసీ సెల్ అధ్యక్షుడు రవి ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు చాప రాజు,



మల్లేష్ గౌడ్, సురేందర్ ముదిరాజ్, ఎల్లంపేట్ మున్సిపల్ అధ్యక్షుడు విఘ్నేశ్వర రెడ్డి, మాజీ అధ్యక్షులు రమణ రెడ్డి, వేముల శ్రీనివాస్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, దేవా, కౌడే మహేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక్ ఇన్‌క్లూ కాలనీ వరకు ఆర్టీసీ బస్సుల పొడిగింపునకు డిపో మేనేజర్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన సామాజిక పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్



**కత్బుల్లాపూర్ జులై 21(ప్రజాజ్యోతి)** కార్తీక్ ఇంన్ క్లూ, కాలనీ వరకు,ఆర్టీసీ బస్సులు పొడిగించాలని డిపో మేనేజర్ ఆంజనేయులు కలిసిన సామాజిక పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ సూరారం ఎక్స్ రోడ్ నుండి తిరుమల, కాలనీ మీదుగా శ్రీకృష్ణ నగర్ వెళ్తున్న ఆర్టీసీ బస్సులు 800 మీటర్ల దూరంలో ఉన్న మా కాలనీ వరకు పొడిగించాలని అక్కడ 80 అడుగుల రోడ్డు ఉందని, బస్సు మలుపుకోవడానికి ఎటువంటి ఇబ్బంది లేదని, ఇక్కడ 500 గృహాలు ఉన్నాయని దీనివల్ల ఆర్టిసి ఆక్యుపెన్సి పెరుగుతుందని, దీనిపై స్పందించిన డిపో మేనేజర్ సర్వే చేయించి బస్సులు పొడిగించే విధంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది డిఎం ను కలిసిన వారిలో సామాజిక పర్యావరణ ప్రేమికుడు కోన రవీందర్ ముదిరాజ,కాలనీ ఉపాధ్యక్షులు గోపాల్ రెడ్డి,రాజు,గోవర్ధన్ పాల్గొన్నారు,

# చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడిన

## ఇద్దరు బాల నేరస్థులు పట్టివేత 7 కేసులు ఛేదన 7 వాహనాల స్వాధీనం

**శేరిలింగంపల్లి, జూలై 21 (ప్రజాజ్యోతి):** చందానగర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన సిఆర్. నంబర్.628/2026, యు/ఎస్ఈసి.305(ఎ) బిఎన్ ఎస్ కేసు దర్యాప్తులో భాగంగా, 21-07-2026 తెల్లవారుజామున లింగంపల్లి రైల్వే స్టేషన్ రోడ్డులో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు బాల నేరస్థులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా,చందానగర్, ఐడీఏ బొల్లారం, జగద్గిరిగుట్ట, మియాపూర్, బాచుపల్లి పోలీస్ స్టేషన్‌ల పరిధిలో మొత్తం 7 ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడినట్లు అంగీకరించారు.వారి స్వచ్ఛంద ఒప్పుకోలు, చూపిన ప్రదేశాల ఆధారంగా 7 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని సంబంధిత కేసులను ఛేదించారు. నిందితులను గౌరవనీయ జువెనైల్ జస్టిస్ బోర్డు, ఎల్.బి.నగర్ వారి ఎదుట హాజరుపరచి అబ్జర్వేషన్ హోమ్ రిమాండ్ కోరుతూ నివేదిక సమర్పించారు.ఇట్టి కేసులో చందానగర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ వి. జనయ్య ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టి, కేసును విజయవంతంగా ఛేదించి నిందితులను పట్టుకోవడంతో పాటు దొంగిలించబడిన వాహనాలను స్వాధీనం చేసుకోవడంలో విశేష ప్రతిభ కనబరిచిన చందానగర్ పోలీస్ స్టేషన్ పోలీసు కానిస్టేబుళ్లు ప్రభాకర్,ఆది శ్రీనివాస్, గోపీకృష్ణ,రాజు లను ఉన్నతాధికారులు అభినందించారు.చందానగర్ పోలీసులు ప్రజలకు తెలియజేయడమేమనగా...ద్విచక్ర వాహనాలను ఎల్లప్పుడూ సురక్షిత ప్రదేశాల్లో పార్క్ చేసి హ్యాండిల్ లాక్‌తో పాటు అదనపు భద్రతా లాక్‌లు వినియోగించాలి. అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల గురించి సమాచారం ఉంటే వెంటనే డయల్-108 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలి.

# వెస్ట్ వెంకటాపురంలో ఎస్ఐఆర్ శిబిరాన్ని పరిశీలించిన సబితా అనిల్ కిషోర్



**అల్వాల్, జూలై 21 ప్రజా జ్యోతి** అల్వాల్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి స్టేషన్ బస్తిలోని మురుగునీటి (యూజీడీ) లైన్‌ను జలమండలి డీజీఎం వెంకటేశ్వర్లుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎదుర్కొంటున్న యూజీడీ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించిన శాంతి శ్రీనివాస్ రెడ్డి, సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా ప్రస్తుత యూజీడీ వ్యవస్థను పూర్తిస్థాయిలో రీమోడలింగ్ చేయాల్సిన అవసరం ఉందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం జలమండలి డీజీఎం వెంకటేశ్వర్లును యూజీడీ రీమోడలింగ్ పనులకు సంబంధించి సమగ్ర అంచనా (ఎస్టిమేట్) సిద్ధం చేయాలని కోరారు. స్థానిక ప్రజలకు భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం అందించేలా ప్రతిపాదనలు రూపొందించి, పనులను త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మార్గదర్శకత్వంలో నియోజకవర్గంలోని మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# స్టేషన్ బస్తీలో యూజీడీ సమస్యకు శాశ్వత పరిష్కారానికి చర్యలు

**అల్వాల్, జూలై 21 ప్రజా జ్యోతి** అల్వాల్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి స్టేషన్ బస్తిలోని మురుగునీటి (యూజీడీ) లైన్‌ను జలమండలి డీజీఎం వెంకటేశ్వర్లుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎదుర్కొంటున్న యూజీడీ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించిన శాంతి శ్రీనివాస్ రెడ్డి, సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా ప్రస్తుత యూజీడీ వ్యవస్థను పూర్తిస్థాయిలో రీమోడలింగ్ చేయాల్సిన అవసరం ఉందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.అనంతరం జలమండలి డీజీఎం వెంకటేశ్వర్లును యూజీడీ రీమోడలింగ్ పనులకు సంబంధించి సమగ్ర అంచనా (ఎస్టిమేట్) సిద్ధం చేయాలని కోరారు. స్థానిక ప్రజలకు భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం అందించేలా ప్రతిపాదనలు రూపొందించి, పనులను త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మార్గదర్శకత్వంలో నియోజకవర్గంలోని మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.



# 2026 తొలి ఏడు నెలల్లో సైబర్ మోసాల బాధితులకు రూ.25 కోట్లకు పైగా నగదు రీఫండ్

## సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసుల విశేష కృషి



**శేరిలింగంపల్లి,జూలై 21 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సైబర్ క్రైమ్ విభాగం 2026 జనవరి నుండి జూలై వరకు సైబర్ ఆర్థిక మోసాలకు గురైన బాధితులకు చట్టపరమైన ప్రక్రియలను పూర్తి చేసి, సంబంధిత న్యాయస్థానాల ఉత్తర్వుల ఆధారంగా రూ.25 కోట్లకు పైగా నగదు రీఫండ్ అయ్యేలా విజయవంతంగా చర్యలు చేపట్టింది.ఈ విజయానికి సైబర్ క్రైమ్ పోలీసుల వేగవంతమైన దర్యాప్తు, మోసపూరిత లావాదేవీలను సకాలంలో ఫ్రీజ్ చేయడం, బ్యాంకులు,ఆర్థిక సంస్థలతో సమన్వయం,అలాగే న్యాయపరమైన చర్యలను సమర్థవంతంగా నిర్వహించడం ప్రధాన కారణాలుగా నిలిచాయి.సైబర్ మోసాలకు సంబంధించిన రీఫండ్ ప్రక్రియలో పోలీసులు, బ్యాంకులు,న్యాయవ్యవస్థ కలిసి పనిచేస్తాయి. బహుళ సంస్థల సమన్వయం, చట్టపరమైన విధానాల కారణంగా కొంత సమయం పట్టడం సహజమే. అయినప్పటికీ,బాధితులకు వీలైనంత త్వరగా నగదు తిరిగి అందేలా సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సంబంధిత బ్యాంకులతో నిరంతరం సమన్వయం కొనసాగిస్తున్నారు.సైబర్ ఆర్థిక మోసాలకు గురైన వెంటనే ప్రజలు జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు కాల్ చేయడం లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయాలని పోలీసులు సూచిస్తున్నారు.వెంటనే ఫిర్యాదు చేయడం వల్ల మోసపూరిత లావాదేవీలను సకాలంలో ఫ్రీజ్ చేసి, నిధుల రికవరీకి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి.బాధితులు లావాదేవీలకు సంబంధించిన అన్ని వివరాలను భద్రపరచి, దర్యాప్తులో పూర్తి సహకారం అందించాలని సూచించారు.సైబర్ మోసాల బాధితులకు నగదు పునరుద్ధరణను మరింత వేగవంతం చేసేందుకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (×4సి) ఆధ్వర్యంలో మనీ రెస్టోరేషన్ మాడ్యూల్ ను ప్రవేశపెట్టింది.ఈ పౌరస్నేహపూర్వక డిజిటల్ వేదిక ద్వారా ఫ్రీజ్ చేసిన నిధులను అర్హులైన బాధితులకు సులభంగా,పారదర్శకంగా తిరిగి అందించే ప్రక్రియను రూపొందించారు.నిర్దేశిత విధానాల ప్రకారం సంబంధిత బ్యాంకు రీఫండ్ చేయదగిన మొత్తాన్ని గుర్తించిన తర్వాత,బాధితుడికి ఎస్ఎంఎస్, ఇ-మెయిల్ ద్వారా ఎం ఆర్ ఎం పోర్టల్ లింక్ పంపబడుతుంది.బాధితుడు ఎన్ సి ఆర్ పి అక్‌నాలెడ్జ్‌మెంట్ నంబర్ ఓటిపితో లాగిన్ అయి, రీఫండ్ అందుకోవాల్సిన బ్యాంక్ ఖాతా వివరాలను ధృవీకరించడం లేదా నవీకరించడం, పాన్ కార్డు అవసరమైతే కోర్టు ఉత్తర్వును అప్‌లోడ్ చేసి దరఖాస్తు సమర్పించాలి. అనంతరం ఆ దరఖాస్తు దర్యాప్తు అధికారికి ఆన్‌లైన్ ద్వారా చేరి, చట్టపరమైన నిబంధనల మేరకు పరిశీలన అనంతరం ఆమోదం లభిస్తే సంబంధిత బ్యాంకు నేరుగా బాధితుడి ఖాతాలో రీఫండ్ మొత్తాన్ని జమ చేస్తుంది.ఈ సాంకేతిక ఆధారిత విధానం ద్వారా సైబర్ మోసాల బాధితులకు రీఫండ్ ప్రక్రియ మరింత వేగవంతంగా,పారదర్శకంగా సులభంగా మారనుంది.గత ఒక నెల కాలంలోనే సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఎం ఆర్ ఎం పోర్టల్ ద్వారా సుమారు రూ.2 కోట్ల రీఫండ్ ప్రక్రియను ప్రారంభించి,సైబర్ మోసాల బాధితులకు త్వరితగతిన న్యాయం అందించే దిశగా మరో కీలక అడుగు వేశారు.

# వేణుగోపాల స్వామి ఆలయ పునరుద్ధరణ పనుల పరిశీలన





**పరిగి, జూలై 21 (ప్రజాజ్యోతి):**పరిగి మున్సిపల్ పరిధిలోని కృష్ణమగుడి తాండలో ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ పునరుద్ధరణ పనులను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ మంగళవారం పరిశీలించారు. ఆలయ అభివృద్ధి, పునరుద్ధరణ పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సంబంధితులకు సూచించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా చేపడుతున్న పనుల పురోగతిని ఆమె అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్, రైతులు, వేణుగోపాల స్వామి భక్తులు పాల్గొని ఆలయ అభివృద్ధి పనులపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఆలయ పునరుద్ధరణ పూర్తయితే భక్తులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కలుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# మాజీ సర్పంచ్ దోమ రామచంద్రయ్యకు కన్నీటి వీడ్కోలు



### అంత్యక్రియల్లో పాల్గొని పడె మోసిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**పరిగి, జూలై 21 (ప్రజా జ్యోతి):** పరిగి మాజీ సర్పంచ్ దోమ రామచంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంగళవారం రామచంద్రయ్య నివాసానికి వెళ్లిన ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.

అనంతరం నిర్వహించిన అంత్యక్రియల్లో కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని రామచంద్రయ్య పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులతో కలిసి అంతిమయాత్రలో పాల్గొన్న ఆయన, మానవత్వానికి ప్రతీకగా స్వయంగా పడె మోసి చివరి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా రామచంద్రయ్య గతంలో పరిగి గ్రామపంచాయతిగా వున్నప్పుడు గ్రామాభివృద్ధికి చేసిన సేవలను కొప్పుల మహేష్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఆయన మరణం పరిగి ప్రాంతానికి తీరని లోటని అన్నారు. అంత్యక్రియల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

# వన్ వార్డ్ ఎవ్రీ డే పటాన్‌చెరు వార్డులో పౌర సమస్యలను సమీక్షించిన సీఎంసీ కమిషనర్



**శేరిలింగంపల్లి, జూలై 21 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ వన్ వార్డ్ ఎవ్రీ డే కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, సెరిలింగంపల్లి జోన్‌లోని పటాన్‌చెరు సర్కిల్ పటాన్‌చెరు వార్డును సందర్శించి పౌర సమస్యలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్, సర్కిల్ బృందం,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ స్థానిక ప్రజలు,రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులతో సమావేశమై వార్డులోని పౌర సమస్యలు మరియు మౌలిక వసతులపై సమీక్ష నిర్వహించారు.స్థానికులు డ్రైనేజీ పొంగిపొర్లడం, డ్రైనేజీ వ్యవస్థ పునర్నిర్మాణం, వీధి దీపాల మెరుగుదల, ఎంపిక చేసిన ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణం, వీధి కుక్కల సమస్య తదితర అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సమస్యలను ప్రాధాన్యతతో పరిశీలించి, అవసరమైన పనులను నిర్ణీత గడువులో చేపట్టాలని కమిషనర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అలాగే పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వన్ వార్డ్ ఎవ్రీ డే కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మమేకమై, క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సమన్వయంతో చర్యలు చేపట్టడం లక్ష్యమని కమిషనర్ పేర్కొన్నారు.

# అక్రమ నిర్మాణాలు ఆపే విక్రమార్కులు ఎవరు?

**తూ తూ మంత్రంగా నోటీసులు.. నిర్మాణాలు మాత్రం యథావిధిగా**

**పేరుకే 111 జీవో.. రక్షణ కల్పించేవారు మాత్రం జీరో**



**మొయినాబాద్: జూలై 21 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయనే ఆరోపణలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. గ్రామంలో 111 జీవో అమల్లో ఉన్నప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి దివ్యను వివరణ కోరగా, తాము విధుల్లో చేరి కేవలం 15 రోజులే అయ్యాయని, ఇప్పటికే అక్రమ నిర్మాణాల యజమానులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. అయితే నోటీసులు అందించినప్పటికీ నిర్మాణ పనులు ఏమాత్రం ఆగకుండా యథావిధిగా కొనసాగుతుండటం పలు అనుమానాలకు తావిస్తోంది.

నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోవడంతో అక్రమ నిర్మాణాలకు ప్రోత్సాహం లభిస్తోందని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. కేవలం నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడం కాకుండా, చట్టప్రకారం నిర్మాణాలను నిలిపివేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.111 జీవో పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన వ్యవస్థలు క్షేత్రస్థాయిలో సమర్థంగా పనిచేయడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత రెవెన్యూ, పంచాయతీ, టౌన్ ప్లానింగ్ అధికారులు సమన్వయంతో తనిఖీలు నిర్వహించి అక్రమ నిర్మాణాలను అరికట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ, జలవనరుల సంరక్షణ కోసం అమలు చేస్తున్న 111 జీవోను కఠినంగా అమలు చేయకపోతే భవిష్యత్తులో మరిన్ని అక్రమ నిర్మాణాలు పెరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అధికారులు తీసుకునే చర్యలపైనే గ్రామస్తుల దృష్టి నెలకొంది.

# ఆర్ ఐ కి ఘన సన్మానం

**రంగారెడ్డి జూలై 21 (ప్రజా జ్యోతి)** సైబరాబాద్ హోంగార్డ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన హోంగార్డ్స్ ఆర్ ఐ వెంకటరమణ కి శుభాకాంక్షలు తెలపారు . .బదిలీ పై వెళ్లిన విజయనంద్ హోంగార్డ్స్ ఆర్ఐ కి ఘనంగా సన్మానంచేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ హోంగార్డ్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ కుమార్ సైబరాబాద్ హోం గార్డ్ సహోదరుడు హోమ్ గార్డ్స్ బుక్క గోపాల్. సైబరాబాద్ హోమ్ గార్డ్స్ ఉపాధ్యక్షులు బుచ్చయ్య పటేల్ సైబరాబాద్ హోంగార్డ్స్ జనరల్ సెక్రటరీ మన్మధరావు చిన్నమ్మ జయలక్ష్మి పాల్గొన్నారు

# ప్రజా జ్యోతి కథనంపై స్పందించిన అధికారులు

**ఎర్ర మట్టి తవ్వకాలను నిలిపివేసిన ఏజీ**




**బషీరాబాద్, జులై 21 -- ప్రజా జ్యోతి** నవల్గా గ్రామ శివారులోని సర్వే నంబర్ 257లో జరుగుతున్న అక్రమ ఎర్ర మట్టి తవ్వకాలపై ప్రజా జ్యోతిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మంగళవారం ఏజీ,అసిస్టెంట్ జ్వాలలిస్ట్ సత్యనారాయణ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పరిశీలన సందర్భంగా సర్వే నంబర్ 257లో ఎర్ర మట్టి తవ్వకాలకు వినియోగిస్తున్న హిటాచీ యంత్రాలు, మట్టి తరలిస్తున్న టిప్పర్లను గుర్తించారు. సంబంధిత అనుమతులు లేవని గుర్తించిన అధికారులు వెంటనే తవ్వకాలను నిలిపివేయాలని కాంట్రాక్టర్లనుఆదేశించారు. అనుమతులు లేకుండా ఎలాంటి తవ్వకాలు చేపట్టరాదని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బషీరాబాద్ఆర్ఐ నాగార్జునరెడ్డి, జిపిఓ అస్లం రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com